

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 సంచిక : 293 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 18 జనవరి 2025 | వెల : 4/-



## 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

- ఈ నెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- ఈసారి రెండు విడతలుగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్
- మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు

## రష్యా తరుపున యుద్ధంలో పోరాడి 12 మంది భారతీయులు మృతి

- రష్యా తరపున యుద్ధం చేస్తున్న 16 మంది భారతీయులు మిస్సింగ్
- ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరపున పోరాడుతున్న భారతీయులు
- ఇప్పటివరకు 12 మంది మృతి
- రష్యా సైన్యం నుంచి బయటకు వచ్చిన 96 మంది



## మహిళా సాధికారికత లక్ష్యంగా




- మహిళలకు రూ.2,500 సాయం, గ్యాస్ బండపై రూ.500 సబ్సిడీ
- నగర వాసుల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు కొత్తగా చర్యలు
- బడుగు వర్గాలతో సహా సమాజంలోని అన్నివర్గాలను సంక్షేమానికి పార్టీ కృషి

## ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్

- ఇది నకిలీ స్కామ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషంగా ఉంది
- ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడంలేదు
- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



# టార్గెట్ తెలంగాణ

- తెలంగాణ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి
- అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలవడమే లక్ష్యంగా బీజేపీ నేతల వ్యూహాలు
- రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బీజేపీ తన ఉనికిని చాటు కునే ప్రయత్నం
- వివిధ రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను ఇప్పటికే అందించింది.
- ఊహించని విధంగా జాతీయ పసుపు బోర్డును తెలంగాణకు సంక్రాంతి కానుకగా ఇచ్చిన కేంద్రం..
- తెలంగాణకు ఇది ప్రధాని మోదీ బహుమతిగా ప్రకటించింది
- పసుపుతో పట్టు సాధించేందుకు బీజేపీ కసరత్తు



హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలవడమే లక్ష్యంగా బీజేపీ నేతలు వ్యూహాలు పన్నుతున్నారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బీజేపీ తన ఉనికిని చాటు కునే ప్రయత్నం చేస్తోంది. వివిధ రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను ఇప్పటికే అందించింది. ఊహించని విధంగా జాతీయ పసుపు బోర్డును తెలంగాణకు సంక్రాంతి కానుకగా ఇచ్చిన కేంద్రం.. తెలంగాణకు ఇది ప్రధాని మోదీ బహుమతిగా ప్రకటించింది. పసుపుతో పట్టు సాధించేందుకు బీజేపీ కసరత్తు ప్రారంభించింది.కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. తెలంగాణలో ఇప్పటికే 8 అసెంబ్లీ, అంతే సంఖ్యలో ఎంపీ సీట్లతో సత్తా చాటిన కమలం పార్టీ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ సంఖ్యను అధికార పీఠంవైపు మళ్లించేలా ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్ ఇచ్చిన కేంద్ర ప్రభు త్వం - మిగతా3లో

## కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు



- 26 నుంచి కొత్త రేషన్ కార్డులు
- కొత్త రేషన్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి
- ప్రజా పాలనపై ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేస్తున్నాయి
- పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

కరీంనగర్

జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ప్రజా పాలనపై ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ - మిగతా3లో

# స్కిల్ వర్సిటీతో బోణి

- రేవంత్ సింగపూర్ పర్యటన..
- తొలిరోజే కీలక ఒప్పందం
- స్కిల్ యూనివర్సిటీ వీసీ, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ మధ్య ఒప్పందం
- హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.




హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే కీలక ఒప్పందం జరిగింది. సింగపూర్ ఐటీఈ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో తెలంగాణలో ఎంగ్ ఇండియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఐటీఈ పాఠ్యాంశాలను స్కిల్ వర్సిటీ ఉపయోగించుకోనుంది. ఈ మేరకు స్కిల్ యూనివర్సిటీ వీసీ, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ మధ్య ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో తొలిరోజు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును - మిగతా3లో



## 37 రోజులు కాదు.. దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో

- సీఎం రేవంత్‌కు తేల్చిచెప్పిన కేటీఆర్
- 100 శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం రాజీనామా చేస్తాం
- ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో. నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం.. అడుగూతనే ఉంటాం
- రైతులను రుణమాఫీ పేరిట మోసం చేసిండు.
- సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు
- పచ్చి మోసగాడు.. పచ్చి అబద్దాల కోరు సీఎం రేవంత్..
- 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి.

## మహా కుంభమేళా వెళ్లే భక్తులకు సూపర్ ఆఫర్..

# ఐఆర్‌సీటీసీ సరికొత్త టూర్

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రయాగ్ రాజ్‌లో మహా కుంభమేళా అత్యంత వైభవంగా జరుగుతోంది. దేశవిదేశాల నుంచి కోట్లాదిమంది భక్తులు ఇక్కడ పుణ్య స్నానం చేయడానికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. దాదాపు 40 కోట్ల మందికిపైగా ఈ మహా కుంభమేళాకు వస్తారని అధికారుల అంచనా. జనవరి 14న ప్రారంభమైన మహా కుంభమేళా మొత్తం 45 రోజుల పాటు జరగనుంది. ఈ నేపథ్యంలోనే ప్రయాణీకుల కోసం ఐఆర్‌సీటీసీ స్పెషల్ టూర్ ప్యాకేజీని తీసుకొచ్చింది.

**దానాపూర్ ఎక్స్‌ప్రెస్..**

తెలుగు రాష్ట్రాల నుంచి ఈ మహా కుంభమేళాకు వెళ్లే భక్తుల కోసం దానాపూర్ ఎక్స్‌ప్రెస్ జర్నీతో సరి కొత్త ప్యాకేజీని ప్రకటించింది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ప్రయాణీకుల కోసం ఎప్పటికప్పుడు స్పెషల్ టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొస్తోన్న సంగతి తెలిసిందే. ప్రయాణికుల అభిరుచులకు తగ్గట్టు అతి తక్కువ ఖర్చుతో ప్రత్యేక టూర్స్ ఆఫర్ చేస్తోంది. ఈ క్రమంలోనే మహా కుంభమేళా టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది.

**తెలుగు రాష్ట్రాల్లో..**

మొత్తం 6 రోజులపాటు అంటే 5 రాత్రులు, 6 పగళ్ల పాటు ఈ ప్యాకేజీ ఉంటుంది. 3 రోజుల పాటు ఉదయం టిఫిన్, రాత్రిపూట భోజనం ఉంటుంది. అంతేకాకుండా ట్రావెల్ ఇన్సూరెన్స్ కూడా ఉంటుంది. ఈ ట్రైన్? జర్నీ హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సికింద్రాబాద్, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమంత్రి, ఏలురు, తుని, దువ్వాడ, విజయనగరం రైల్వే స్టేషన్లలో మహా కుంభమేళకు వెళ్లాలనుకునే భక్తులు ఈ ట్రైన్? ఎక్కొచ్చు. ఈ టూర్‌లో భాగంగా భక్తులు వారణాసి కూడా కవర్ చేయవచ్చు.ఈ నెల 17, 19, 24 తేదీల్లో అదేవిధంగా వచ్చే నెల ఫిబ్రవరిలో 2, 7, 14, 16, 21 తేదీల్లో ఈ ఆధ్యాత్మిక యాత్ర టూర్ ప్రారంభం కానుంది.



**టికెట్ ధరలు ఇలా ఉన్నాయి:**

థర్డ్ ఏసీలో సింగిల్ షేరింగ్ – రూ. 48,730
డబుల్ షేరింగ్ – రూ. 31,610
ట్రిపుల్ షేరింగ్ – రూ. 29,390
5–11 ఏళ్ల చిన్నారుల కోసం..
(విత్ బెడ్) – రూ. 22,890
వితౌట్ బెడ్ – రూ. 14,650
స్లీపర్ క్లాస్‌లో సింగిల్ షేరింగ్ – రూ. 45,700
డబుల్ షేరింగ్ – రూ. 28,570
ట్రిపుల్ షేరింగ్ రూ. 26,360
5–11 ఏళ్ల చిన్నారులు:
విత్ బెడ్ రూ. 19,860
వితౌట్ బెడ్ – రూ. 11,620

## రష్యా తరుపున యుద్ధంలో పోరాడి 12 మంది భారతీయులు మృతి


**న్యూఢిల్లీ:** ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరపున పోరాడుతున్న 16 మంది భారతీయులు కనిపించకుండా పోయినట్టు విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో 126 మంది భారతీయులు పాల్గొన్నట్టు సమాచారం ఉందని తెలిపారు. వీరిలో 96 మంది సైన్యం నుంచి బయటకు వచ్చారని చెప్పారు. వీరిలో కొందరు స్వదేశానికి తిరిగొచ్చారని వెల్లడించారు. ఇప్పటి వరకు యుద్ధంలో పోరాడుతూ 12 మంది మరణించారని తెలిపారు. అక్కడే ఉండిపోయిన వారిని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరుపున పోరాడిన భారతీయుల్లో 12 మంది మరణించారు. మరో 16 మంది ఆచూకీ తెలియడం లేదు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని నిర్ధారించింది. యుద్ధంలో మరణించిన భారతీయుల మృతదేహాలను, గాయపడిన వారిని దేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరుపున ఫైట్ చేసిన కేరళకు చెందిన బినిల్ బాబు మరణించాడు. గాయపడిన మరో భారతీయుడు జైన్ టికె, మాస్కోలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, తాజా మరణాల నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరుపున పోరాడుతున్న భారతీయులపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు 126 మంది భారత పౌరులు రష్యా సైన్యంలో పని చేశారని తెలిపారు. 96 మందిని రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేయడంతో వారు దేశానికి తిరిగివచ్చినట్లు చెప్పారు. మరోవైపు రష్యా సైన్యంలో చేరిన వారిలో 12 మంది భారతీయ పౌరులు మరణించారని రణధీర్ జైస్వాల్ తెలిపారు. ప్రస్తుతం రష్యా ఆర్మీలో 18 మంది భారతీయులు మిగిలి ఉన్నట్లు చెప్పారు. అయితే వీరిలో 16 మంది ఆచూకీ తెలియడం లేదని అన్నారు. వారు తప్పిపోయినట్లుగా రష్యా పేర్కొన్నదని వివరించారు. మిగిలిన భారతీయులను రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేసి త్వరగా స్వదేశానికి పంపాలని ఆ దేశాన్ని భారత్ కోరిందన్నారు.

## ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్




**న్యూఢిల్లీ:** ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్ అని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఇది నకిలీ స్కామ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషంగా ఉందని చెప్పారు. కేంద్రంలో ప్రభుత్వం మారి దర్యాప్తు చేపడితే ఆయుష్మాన్ భారత్ పథకంలో జరిగిన భారీ అవినీతి గురించి ప్రజలకు తెలుస్తుందని అన్నారు. కాగా, ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడంలేదు. ఈ నేపథ్యంలో పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం–అభీమ్)ను ఢిల్లీలో అమలు చేయడానికి జనవరి 5 లోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకం చేయాలని డిసెంబర్ 24న ఆప్ ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. మరోవైపు ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఆయుష్మాన్ భారత్ అమలు కోసం ఒప్పందం చేసుకోవాలన్న ఢిల్లీ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. కేంద్రం, ఇతరుల స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది.

## మహిళా సాధికారికత లక్ష్యంగా



న్యూఢిల్లీ: దేశ రాజధాని వాసులకు పలు సంక్షేమ చర్యలకు భరోసా ఇస్తూ భారతీయ జనతా పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప్ పత్ర–1'ను శుక్రవారంనాడు ప్రకటించింది. పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈ మేనిఫెస్టోను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విడుదల చేశారు. ఓటర్లను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగా ఢిల్లీలోని ప్రతి మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని బీజేపీ ప్రకటించింది. మహిళా సాధికారికత లక్ష్యంగా వారికి మరింత ఆర్థిక పరిపుష్టి కల్పిస్తామని హామీ ఇచ్చింది. పెరుగుదుల ధరవరలతో గృహాలపై పడుతున్న భారాన్ని దష్టిలో ఉంచుకుని ఎల్పీజీ సిలెండర్లపై రూ.500 సబ్సిడీ ఇస్తామని వాగ్దానం చేసింది. మేనిఫెస్టో విడుదల అనంతరం జేపీ నడ్డా మీడియాతో మాట్లాడుతూ, నగర వాసుల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు కొత్తగా చర్యలు తీసుకుంటూ అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని చెప్పారు. బడుగు వర్గాలతో సహా సమాజంలోని అన్నివర్గాలను సంక్షేమానికి పార్టీ కృషి చేస్తుందన్నారు. 2014లో తాము 500 వాగ్దానాలు చేశామని, 499 వాగ్దానాలను అమలు చేశామని, 2019లో 235 వాగ్దానాల్లో 225 నెరవేర్చామని చెప్పారు. తక్కినవి కూడా వివిధ దశల్లో అమలుకు సిద్ధమవుతున్నాయని నడ్డా చెప్పారు.


**మేనిఫెస్టోలో కీలక వాగ్దానాలు**

–మహిళా సమృద్ధి యోజన కింద రూ.2,500 ఆర్థిక సాయం
–ఢిల్లీలోని పేద మహిళలకు రూ.500 సిలెండర్ సబ్సిడీ
–ప్రతి హెూలి, దిపావళికి ఒక సిలెండర్ ఉచితం
–మహిళలకు 6 న్యూట్రీషనల్ కిట్‌లు, గర్భిణీ స్త్రీలకు రూ.21,000 సాయం
–తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఆయుష్మాన్ భారతి యోజనకు నిర్ణయం, అదనంగా రూ.50,00 హెల్త్ కవర్.

## 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఖరారయ్యారు. రెండు విడతలుగా జరిగే ఈ సమావేశాల్లో తొలి విడత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకూ జరుగుతాయి. పార్లమెంటు సమావేశాల షెడ్యూల్ ప్రకారం, ఈనెల 31న పార్లమెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ప్రారంభవుతాయి. ఫిబ్రవరి 1న 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 5న, రవిదాస్ జయంతి నేపథ్యంలో ఫిబ్రవరి 12న పార్లమెంటు కార్యకలాపాలకు సెలవు ఇవ్వాలని నిర్ణయించారు. శుక్రవారం సాయంత్రం అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## ఆసుపత్రి రూఫ్‌టాప్‌పై హెలిప్యాడ్.. ఈ తరహాలో ఇదే మొదటిది



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి అరుదైన ఘనత సాధించింది. ఆసుపత్రి రూఫ్‌టాప్‌పై హెలిప్యాడ్‌ను నిర్మించి విజయవంతంగా ట్రయిల్ రన్ నిర్వహించింది. బెహలా ఫ్లైయింగ్ క్లబ్ నుంచి బయలు దేరిన అగస్టా 109 ఎస్‌పీ హెలికాప్టర్ శుక్రవారంనాడు ఆసుపత్రి రూఫ్‌టాప్‌పై సక్సెస్‌ఫుల్‌గా ల్యాండ్ అయింది. ఎమర్జెన్సీ హెల్త్‌కేర్ సేవల్లో ఇదొక కీలకమైన మైలురాయి అని ప్రైవేటు సూపర్ స్పెషాలిటీ దేసున్ హాస్పిటల్ ప్రకటించింది. ఎమర్జెన్సీ హెల్త్‌కేర్ సేవల కోసం దేసున్ హాస్పిటల్ రూఫ్‌టాఫ్ హెలిప్యాడ్ సేవలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ జనవరి 14న అనుమతి ఇచ్చింది. తొలి ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. శుక్రవారంనాడు నిర్వహించిన ట్రయిల్ రన్ విజయవంతం కావడంపై దేసున్ ఆసుపత్రి చైర్మన్ అండ్ మేనేజింగ్ డెరెక్టర్ సాజల్ దత్తా సంతోషం వ్యక్తం చేశారు. "ఇది మా అందరికీ గర్వకారణం. తీవ్ర ప్రాణాపాయంలో చిక్కుకున్న పేషెంట్లకు ఎమర్జెన్సీ సేవలు అందించేందుకు ఈ హెలిఫ్యాడ్ ఎంతో ఉపయోగపడుతుంది. పశ్చిమబెంగాల్‌కు మాత్రమే కాకుండా ఈశాన్య, తూర్పు భారతదేశంలోని వారందిరికీ ఈ అత్యవసర సేవలు అందుబాటులోకి తెస్తా" అని సాజల్ దత్తా తెలిపారు.

## కంగనా 'ఎమర్జెన్సీ'కి వ్యతిరేకంగా పంజాబ్‌లో నిరసన




**చండీఘడ్:** సినీ నటి కంగనా రనౌత్ నటించిన ఎమర్జెన్సీ చిత్రం ఇవాళ రిలీజ్ అవుతున్నది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితకథ ఆధారంగా ఈ చిత్రాన్ని తీశారు. అయితే ఆ ఫిల్మ్ రిలీజ్‌ను వ్యతిరేకిస్తూ ఇవాళ పంజాబ్‌లో సిక్కులు ఆందోళనకు దిగారు. అమృత్‌సర్‌లోని ఓ సినిమా హాల్ వద్ద భారీ సంఖ్యలో ఎస్‌జీపీసీ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఎమర్జెన్సీ చిత్రంపై బ్యాన్ విధించాలని ఎస్జీపీసీ పంజాబ్ సర్కార్‌ను కోరింది.పంజాబ్‌లోని అన్ని సినిమా హాళ్లలో షోలను రద్దు చేయాలని కోరింది. కాంగ్రెస్ ఎంపీ, పంజాబ్ చీఫ్ అమరిందర్ సింగ్ రాజా.. మాట్లాడుతూ.. ఇలాంటి సినిమాలు తీసినప్పుడు, ఆ చిత్రాల్లో వాస్తవాలను వక్రీకరిస్తారని పేర్కొన్నారు. మసాలా లేకుండా సినిమా సక్సెస్ కాదన్నారు. ప్రజల్ని ఎంటర్‌టైన్ చేసేందుకు ఇలాంటి సినిమాలు తీయడం సరికాదన్నారు. ప్రభుత్వాలు, సెన్సార్ బోర్డులు .. ఇలాంటి చిత్రాలపై నిఘా పెట్టాలన్నారు. చిత్రంలో చూపించింది నిజం కాదు అని, అది కేవలం ఓ స్క్రిప్టు మాత్రమే అని ఆయన పేర్కొన్నారు.

## 255 మంది అధికారులకు నోటీసులు.. విషయం ఏంటంటే..

**బళ్లారి(బెంగళూరు):** ప్రభుత్వ అధికారుల పనితీరుపై జిల్లాలో 95 ఫిర్యాదులు నమోదు కాగా, వాటిని ఈ నెల 18వ తేదీన ఉప లోకాయుక్త అధికారి జస్టిస్ బి.వీరప్ప విచారించనున్నారు. వివిధ శాఖలకు చెందిన 255 మందిపై అధికారులు 95మంది లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. వీరందరికి జిల్లా లోకాయుక్త ఎస్పీ ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఈ నెల 18వ తేదీన జరగనున్న ఉప లోకాయుక్త విచారణలో నోటీసులు అందుకున్న అధికారులు, ఆయా శాఖల ప్రధాన అధికారులు విచారణకు హాజరు కావాల్సి ఉందని నోటీసులో సూచించారు. అన్ని కేసులు విచారణ జరపనున్న ఉప లోకాయుక్త అధికారి అదేరోజు ఆదేశాలు జారీ పిర్యాదులు పరిష్కరించనున్నట్లు సమాచారం. చాలా వరకు కేసులు ఇప్పటికే విచారణ జరిగాయి. ఇంకా కొన్నికేసులు విచారణ చేయాల్సి ఉంది. ఉప లోకాయుక్త అధికారి బళ్ళారి పర్యటన నేపథ్యంలో జిల్లా పాలనామండలికి చురుకు ముట్టినట్లు అయింది. లోకాయుక్త అధికారులు ఏ ప్రభుత్వ కార్యాలయానికి ఎపుడు వస్తారోనని అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. దీంతో రాత్రిపగలు తేడాలేకుండా ఆఫీసుల్లో ఫైళ్ళు సర్దేపనిలో నిమగ్నమయ్యారు.


జిల్లాధికారి ఆధ్వర్యంలో ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి కార్యాలయాల్లో ఎలాంటి దోషాలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో క్రింది స్థాయి ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయం ముఖ్యస్తులు విశ్రాంతి లేకుండా పనులు చేయిస్తున్నారు. గురువారం




ఉపలోకాయుక్త అధికారి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తెల్లవారు జామున బళ్ళారి ఏపీఎంసీ, జిల్లా ఆసుపత్రి, తాసీల్దారు కార్యాలయం, బళ్ళారి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాల(బిమ్స్)లో రోగులకు అందుతున్న వైద్యసేవలు గురించి పర్యవేక్షించడం గమనార్హం. జిల్లాస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అవినీతికి సంబంధించి 30 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు, ఇందులో 15ఏళ్ళ క్రితం నమోదైన కేసులు ఉన్నట్లు తెలిసింది. కొన్నికేసులకు సంబంధించి చార్జ్‌షీట్ వేసేందుకు సంబంధిత అధికారుల నుండి అనుమతి కోరినట్లు తెలిసింది. కొన్ని అభ్యర్థులు తిరస్కరించగా, కొన్ని అభ్యర్థులు మంజూరు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ఒక ప్రశ్నకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో ఈ వాస్తవాలు వెలుగుచూశాయి కేసుల స్వరూపం భిన్నంగా ఉండడంతో 18న విచారణ జరగనుందని అధికారుల సమాచారం.

## బార్‌లో అసభ్యకర ప్రవర్తన.. 40 మందిపై కేసు నమోదు

**థానే:** మహారాష్ట్రలోని థానే జిల్లాలోని ఓ బార్‌లో అసభ్యకర ప్రవర్తన కింద 40 మందిపై కేసు నమోదు చేశారు. దీంట్లో 8 మంది మహిళా సర్వర్లు, మరికొంత మంది కస్టర్లు కూడా ఉన్నారు. బార్‌లో ఆ వ్యక్తులు అభ్యంతరకరంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కళ్యాణ్–షిల్ రోడ్డు మార్గంలో ఉన్న బార్‌లో అర్థరాత్రి అధికారులు తనిఖీ నిర్వహించారు. ఆ సమయంలో బార్‌లో అసభ్యకర సంఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు తెలిపారు. జనవరి 14వ తేదీ రాత్రి ఈ ఘటన జరిగింది. డోంబివాలిలోని మన్‌పాడా పోలీసులు.. బార్‌తో లింకున్న 23 మంది పురుషులపై కేసు బుక్ చేశారు. 8 మంది మహిళా సర్వర్లు, 8 మంది కస్టమర్లపై కూడా ఆ కేసు నమోదు చేశారు. కేసుతో లింకున్న ఎవర్నీ అరెస్టు చేయలేదు.



## సైఫ్ అలీ ఖాన్ కేసు.. పోలీసుల మరో ట్విస్ట్

ప్రముఖ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి హాట్ టాపిక్‌గా మారింది. దేశంలోని అన్ని చిత్రపరిశ్రమలను ఉలిక్కిపడేలా చేసిన ఈ కేసులో ఒక్కొక్కటిగా సంచలన విషయాలు బయటపడుతున్నాయి. గంటకో మలుపు తిరుగుతున్న ఈ కేసులో తాజాగా ముంబై పోలీసులు మరో బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. వాడు వీడు కాదని.. అసలు నిందితుడు తమ అదుపులో లేడంటూ బాంబు పేల్చారు. ఇప్పటివరకు ఎవర్నీ అరెస్ట్ చేయలేన్నారు. సైఫ్ అలీ ఖాన్ కేసులో నిందితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారంటూ ఉదయం కథనాలు వచ్చాయి. దీనిపై పోలీసులు రియాక్ట్ అయ్యారు. పొద్దున బాంద్రా పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చిన వ్యక్తికి సైఫ్ మీద దాడితో సంబంధం లేదని స్పష్టం చేశారు. నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. నిందితుడు తమ అదుపులో ఉన్నాడని వస్తున్న పుకార్లలో నిజం లేదని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎవర్నీ అదుపులోకి తీసుకోలేదని చెప్పుకొచ్చారు.

సూర్య
శనివారం 18 జనవరి 2025

# 37 రోజులు కాదు.. దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో..

**రంగారెడ్డి :** 37 రోజులు కాదు దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో.. భయపడేటోడు ఎవడూ లేడు అని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. కానీ ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో. నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం.. అడుగూతనే ఉంటాం. పేదల తరపున కొట్లాడుతూనే ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు వస్తారు.. చేయి గుర్తుకు ఓటేయండి అని అడుగుతారు. మీ సీఎం రైతుభరోసా కింద ఎకరానికి 17500 చొప్పున బాకీ ఉన్నాడు.. ఆ డబ్బులు చెల్లిస్తే ఓట్లు వేస్తామని చెప్పండి. బాకీ ఉన్నోన్ని అడిగినట్టు గల్లా పట్టుకుని అడగాలి.. అభయ హస్తం భస్మాసుర హస్తం అయిపోందని నిలదీయాలని ఆడబిడ్డలకు, రైతులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మహిళలకు చిలుకకు చెప్పినట్టు చెప్పిండు కేసీఆర్. కాంగ్రెసోళ్లను నమ్మకండి అని చెప్పిండు. నెలకు 2500 పడ్డాయా..? 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు అయ్యాయా.? కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి ఈ ఏడాది 30 వేలు బాకీ ఉన్నాడు. ఓట్లు అడిగితే 30 వేలు చెల్లించి ఓట్లు అడగండి అని కాంగ్రెసోళ్లకు చెప్పండి. రేపు తప్పిదారి.. 12 వేలు ఇస్తుండుగా అని ఓట్లు వేస్తే.. మళ్లీ ఇవ్వడు. ఓట్లుప్పుడు మాత్రమే పైసలు ఇస్తడు.. సర్పంచ్ ఎన్నికలప్పుడు వేస్తడు.. మళ్లీ నాలుగేండ్ల వరకు కనిపించడు. కాబట్టి రైతుబీమా, రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎక్కడ అని నిలదీయండని రైతులకు, ఆడబిడ్డలకు కేటీఆర్ సూచించారు.

ఈ ఏడాది కాలంలో నాలుగైదు లక్షల లగ్గాలు అయ్యాయి. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకతలేదా ..? బంగారం షాపుడో నిన్ను నమ్మడం లేదా..? పెళ్లైన ఆడబిడ్డలకు 80 వేల చొప్పున బాకీ ఉన్నాడు. సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు. పచ్చి మోసగాడు.. పచ్చి అబద్దాల కోరు సీఎం రేవంత్.. 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. మనం కేసులు పెట్టినా..



పోలీసులు దరఖాస్తు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డి భయం పట్టుకుంది వాళ్లకు. అందుకే ఓట్లప్పుడే రేవంత్ రెడ్డికి చురుకు పెట్టాలని కేటీఆర్ చెప్పారు.

**100 శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం రాజీనామా చేస్తాం.**

రాష్ట్రంలో ఏ ఒక్క ఊరిలోనైనా వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలమంతా రాజీనామా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇవాళ పేపర్లలో బెస్ట్ జోక్ చూసినా.. రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయిండు.. అక్కడ స్పీచ్ ఇస్తుండు.. తెలంగాణలో మొత్తం ఉద్ధరించిన.. ఢిల్లీలో కూడా ఉద్ధరిస్తానని, మీరు నా మాట నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వండి. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాం.. రుణమాఫీ చేశాను. 100 రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా.. ఢిల్లీలో కూడా అదే చేస్తానని రేవంత్ రెడ్డి చెబుతున్నాడు. అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా..? కూట్లో రాయి తీయనోడు.. ఏట్లో రాయి తీస్తాడా..? సీఎం అబద్ధాలు చెప్పొచ్చునా..? ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ అమలైంది.. అది కూడా ఫ్రీ బస్సు. మా ఊరికి బస్సే దిక్కు లేదు అని కొందరు లొల్లి పెడుతున్నరు. మీరు తిట్టే తిట్లకు రోషమున్నడు అయితే బకెట్లో నీళ్లు నింపుకుని దాంట్లో దూకి చచ్చిపోతాడు. కానీ ఆయన రేవంత్ రెడ్డి.. ఆయనకు రోషం, సిగ్గు లేదు. అబ్బదాలు చెప్పుడు ఆయనకు అలవాటు. ఒక్క మాట అడుగుతున్నా.. ఊర్లల్లో ఒక మాటిస్తే, బాకీ ఇస్తే తిరిగి ఇవ్వకపోతే కేసు పెడుతాం.. 420 కేసు పెడుతాం.. చీటింగ్ చేసిండు అని. మరి ఇన్ని మోసాలు చేసిన కాంగ్రెస్ సర్కార్‌ను విడిచి పెడుదామా..? అని కేటీఆర్ ప్రజలను అడిగారు.

రైతులను రుణమాఫీ పేరిట మోసం చేసిండు. రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నాడు. కానీ పూర్తిగా రుణమాఫీ కాలేదు. నీకు నిజాయితీ ఉంటే.. నీ సొంతూరు కొండారెడ్డిపల్లెకు పోదాం.. కొడంగల్‌కు పోదాం.. రుణమాఫీ అయిందని చెప్తే రాజీనామా కాదు రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పాను. ఉలుకు పలుకు లేదు. రాష్ట్రంలో ఏ ఊరికైనా సరే.. డేట్, ప్లేస్, టైమ్ నీ ఇష్టం.. నువ్వు కాకపోతే నీ మంత్రులను పంపించు. వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే మొత్తం బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేసి పోతాం. చారణా రుణమాఫీ కూడా కాలేదు. కానీ ఇవాళ ఢిల్లీకి పోయి రుణమాఫీ చేసిన అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

కేసీఆర్ మీకు బిచ్చమేసినట్టు రైతుబంధు కింద రూ. 10 వేలు ఇస్తుండు.. నన్ను గెలిపిస్తే రూ. 15 వేలు ఇస్తానని అన్నాడు. ఏడాది దాటిపోయింది.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎన్నికలప్పుడు 7600 కోట్లు రైతుబంధు వేసేందుకు మేం సిద్ధమైతే ఈసీకి ఉత్తరం రాసిండు రేవంత్ రెడ్డి. ఈ టైమ్‌లో వేస్తే కేసీఆర్‌కు ఓట్లు వేస్తారని చెబితే మోదీ ప్రభుత్వం ఆపింది. ఎన్నికలు అయిపోయాక రైతులను ఇబ్బంది పెట్టిండు. కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడుతుండే.. ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి. కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేసిండు. వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు. అందుకే ఇవాళ ధర్నా పెట్టాం. ఎందుకంటే.. ఇది ప్రారంభం మాత్రమే.. రాష్ట్రమంతా ధర్నాలు పెడుతాం. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు ఇవ్వాలి రైతుభరోసా. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. వానాకాలం రైతుబందును ఎగ్గొట్టిండు.. దాన్ని కూడా విడిచి పెట్టొద్దు అని కేటీఆర్ చెప్పారు.

# టార్గెట్ తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

త్వరలోనే రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టును కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. దేశంలో ఇలాంటి రైల్వే ప్రాజె క్టు ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలోనూ లేదు. తెలంగాణకు ఇస్తే మాత్రం అదో పెద్ద అఛీవ్‌మెంట్ అవుతుంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం అడుగుతున్న జాతీయ రహదారుల ప్రాజెక్టులను దాదాపుగా మంజూరు చేస్తూ వస్తున్నారు. రాష్ట్ర రహదారులను కూడా జాతీయ రహదారులుగా మార్చేందుకు కేంద్రం అంగీకరిస్తోంది. దీనికి తోడు అనేక కొత్త రైల్వే ప్రాజెక్టులను సైతం రాష్ట్రానికి మంజూరు చేస్తున్నారు. హైదరాబాద్, కాచిగూడ, సికింద్రాబాద్, చర్లపల్లి సహా 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ. 2వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సైతం కేంద్రం ఇచ్చింది. దీంతో తెలంగాణకు ఊహించని విధంగా ప్రాజెక్టులు కేంద్రం నుంచి తరలివస్తున్నాయి. భవిష్యత్తులో తెలంగాణలో అధికారం చేజిక్కించుకునే లక్ష్యంతోనే బడ్జెట్ కేటాయింపులు లభిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మొదట కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వమంటే ఇవ్వమని పార్లమెంట్ సాక్షిగా చెప్పింది ఎన్డీఏ సర్కారు. దీంతో కోచ్ ఫ్యాక్టరీ రాదని ఇక్కడి ప్రజలు, రాజకీయ నాయకులు భావించారు. ఆ తర్వాత ఎవరూ ఊహించని విధంగా వ్యాగన్ వర్క్‌షాపును కాస్త కోచ్ ఫ్యాక్టరీగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే సీన్ నిజామాబాద్‌లోనూ రిపీట్ అయ్యింది. అక్కడ పసుపు బోర్డును ఇవ్వలేమని పేర్కొంటూ మొదట స్పైసెస్ బోర్డు రీజినల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇది నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌కే కాదు తెలంగాణ బీజేపీకే శరాఘాతంగా మారుతుందని అంతా భావించారు. సీన్ కట్ చేస్తే స్పైసెస్ రీజినల్ కార్యాలయం పోయి జాతీయ పసుపు బోర్డు కూడా ఏర్పాటయ్యింది. ఓ సాధారణ బీజేపీ కార్యకర్తను ఈ బోర్డుకు చైర్మన్‌గా నియమించడం



గమనార్హం. 2014లో టీడీపీతో పొత్తు పెట్టుకున్న బీజేపీ అనంతరం ఒంటరి పోరుకు ప్రాధాన్యమిచ్చి ఎన్నికల్లో బలాన్ని పెంచుకుంటూ వస్తోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 6 శాతం ఓట్లతో ఒక్క సీటే గెలిచిన బీజేపీ, 5 నెలల వ్యవధిలో జరిగిన 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 19 శాతం ఓట్లతో 4 స్థానాల్లో గెలిచింది. తర్వాత జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఊహించని విధంగా గణనీయమైన సీట్లు సాధించి, హుజురాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచి ప్రత్యామ్నాయ పార్టీగా ఎదిగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సంస్థాగత సమస్యలతో 13 శాతం ఓట్లతో 8 స్థానాలకే పరిమితమైంది. 6 నెలల వ్యవధిలో జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో 35 శాతం ఓట్లతో 8 స్థానాల్లో గెలిచింది. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రంలో ఎవరున్నా.. ఢిల్లీలో మోదీయే ఉండాలనే లక్ష్యంతో ప్రజలు తీర్పు ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో 35 శాతం ఓట్లు పొందిన బీజేపీకి ఇప్పుడు బీఆర్ఎస్ బలహీనపడడం ఒక మంచి అవకాశంగా చూస్తోంది. 8 స్థానాల్లో గెలిచిన పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే 56 అసెంబ్లీ సెగ్మెంట్లలో కూడా పార్టీ బలోపేతానికి ఎంపీలు కృషి చేస్తే సగం సీట్లలో పార్టీ పటిష్టపడినట్లే. గెలిచిన 8 మంది ఎంపీలు, రెండో స్థానంలో నిలిచిన మరో ఏడుగురు ఎంపీ అభ్యర్థులతో పాటు ఇప్పటికే ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు కూడా కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేసేలా అధిష్ఠానం వ్యూహాలు రూపొందిస్తున్నది. అధిష్ఠానం రాష్ట్రానికి తాయిలాలు ప్రకటిస్తే రాబోయే ఎన్నికల్లో తాము ప్రచారం చేసుకునేందుకే కాకుండా ప్రజల్లోనూ విశ్వాసం ఏర్పడుతుందని పార్టీ నేతలు చెప్తున్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలు... పీఛే మూడ్

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయాల్లో మార్పు కనిపించింది. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలా చేరిన వారిని బీఆర్ఎస్ హైకమాండ్ కు అత్యంత సన్నిహితులైన వారు ఉన్నారు. అదే సమయంలో ఇంకా చాలా మంది చేరేందుకు సిద్ధంగా ఉన్నారని గతంలో కేసీఆర్ చేసినట్లుగా బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ ఫిరాయింపుల నెంబర్ పది మందితోనే ఆగిపోయింది. ఇప్పుడు చేరిన ఆ పదిమందిలోనూ కొంత మంది వెనక్కి వెళు తనారన్న ప్రచారం ఊపందుకుందిదానం నాగేందర్ కాంగ్రెస్ కు మెల్లగా దూరమవుతున్నారని ఆయన మాటల్ని బట్టి రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి కిషన్ రెడ్డికి గట్టిపోటీ ఇచ్చారు. అయితే తనకు కాంగ్రెస్ సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని అనుకుంటున్నారు. అసలు పట్టించుకోవడంలేదన్న ఉద్దేశంతో మళ్లింది కొత్త కొత్త ప్రకటనలు ప్రారంభించారు. కేటీఆర్ ప్రకటనలను సమర్థిస్తూ మీడియాతో మాట్లాడుతున్నారు. ఫార్ములా ఈ రేసు వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని.. అందుకే తాము నిధులు మంజూరు చేశామని కేటీఆర్ చెబుతున్నారు. ఇదే వాదనను దానం నాగేందర్ సమర్థించారు. పార్ములా ఈ వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందన్నారు. అదే సమయంలో హైడ్రా పై కూడా నాగేందర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల ప్రజలకు.. హైదరాబాద్‌కు చాలా నష్టం జరుగుతోందన్నారు. యూట్యూబ్ చానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తూ ఆయన కొన్ని వ్యాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీలో కేటీఆర్ పై బూతులు మాట్లాడిన వైనం, హెచ్చరించిన వైనం తప్పేనని.. ఆ విషయంలో తాను కేటీఆర్ ను వ్యక్తిగతంగా కలిసి క్షమాపణలు చెప్పానని అంటున్నారు. దానం నాగేందర్ తీరు చూస్తే.. ఏదో తేడాగా ఉందన్న అభిప్రాయానికి కాంగ్రెస్ నేతలు వస్తున్నారు. గద్వాల నుంచి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఓ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ తో మళ్లీ టచ్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికను కాంగ్రెస్ క్యాడర్ వ్యతిరేకించింది. పార్టీలో చేరిన తర్వాత కూడా ఎవరూ ఆయనను కలిసేందుకు రాలేదు. చివరికి ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన సరితా తిరుపతయ్య కూడా ఆయన కాంగ్రెస్ లో చేరేందుకు అంగీకరించలేదు. వీరెవరినీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సముదాయించలేదని.. కాంగ్రెస్ లో ఇమడలేని పరిస్థితులు కల్పిస్తున్నారని బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భావిస్తున్నారు. అప్పట్లోనే మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయనతో చర్చించి.. రాజకీయంగా హడావుడి నిర్ణయాలు తీసుకుని నష్టపోవద్దని నచ్చచెప్పారు. కారణం ఏదైనా పది మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు కాంగ్రెస్ లో చేరిపోయారు. ఇప్పుడు వారు అధికార పార్టీగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ తమకు ఇచ్చిన హమీలు నెరవేర్చినా నెరవేర్చకపోయినా.. అధికార పార్టీ ఎమ్మెల్యే అనే హోదా మాత్రం ఉంటుంది. ఈ కారణంగా ఎమ్మెల్యేలు వెనక్కి వెళ్లేందుకు పెద్దగా ఆసక్తి చూపించరని అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ తమ ఎమ్మెల్యేలు వెనక్కి వస్తున్నారని ప్రచారం చేసుకుంటున్నారు కానీ అది జరగదని అంటున్నారు.

## స్కిల్ వర్సిటీతో బోణి

-మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవెలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం తరఫున అకడిమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్, ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ సంతకాలు చేశారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది.

**సింగపూర్ మంత్రితో...**

కాగా.. ఈరోజు ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వీవీఎన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ భేటీలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత.. వాటి విలువ ఎంతంటే..



**హైదరాబాద్:** నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి 190 గ్రాముల హెరాయిన్, ద్విచక్రవాహనం, మొబైల్స్ సహా ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ. 23 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మీడియాకు రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్ బాబు వివరాలు తెలిపారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన మహేష్, మహిపాల్‌గా గుర్తించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో అధిక ధరలకు నిందితులు హెరాయిన్ విక్రయిస్తున్నారని అన్నారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారైనా నేరేడ్‌మెట్ పరిధిలో స్థిరపడ్డారని అన్నారు. వినియోగదారులకు డ్రగ్స్ చేరవేయడంలో వివిధ పద్ధతులు వాడుతున్నారన్నారు. నిందితులు గ్యాస్ సిలిండర్ రిపేర్లు చేసే వారిగా పనిచేస్తున్నారని తెలిపారు. గ్యాస్ రిపేర్‌కు సంబంధించిన పరికరాల్లో ప్యాక్ చేసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని అన్నారు. గ్యాస్ సిలిండర్ వాల్వ్‌లలో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారని తెలిపారు. అనుమానం రాకుండా ఇలాంటి టెక్నిక్స్ వాడుతున్నారని చెప్పారు. ఓలా, ఊబర్, రాపిడో సహా ఇతర మార్గాల ద్వారా వీటిని కస్టమర్లకు చేరవేస్తున్నారన్నారు. 200 గ్రాముల హెరాయిన్ లక్ష రూపాయలకు కొనుగోలు చేసి... దానిని దాదాపు రూ. 23 నుంచి 25 లక్షల వరకు విక్రయిస్తున్నారన్నారు. రాజస్థాన్‌కు చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్ పెడ్లర్ నుంచి నిందితులు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. 2024 నుంచి ఇప్పటి వరకు రాచకొండ పరిదిలో దాదాపు రూ. 88 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశామని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని చెప్పారు. పిల్లలు, యువత ఇలాంటి మత్తు పదార్థాలకు బలికావద్దంటే... ప్రజల సహకారం కూడా కావాలని చెప్పారు. డ్రగ్స్ సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు. వీటిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కళాశాలల్లోకి వెళ్లి యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. నిన్న జరిగిన కాల్పుల ఘటనకు సంబంధించి తమ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు కూడా వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టారని సీపీ సుధీర్ బాబు తెలిపారు.

## కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు. కాగా.. ఆరు గ్యారెంటీలను రేవంత్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను రేవంత్ ప్రభుత్వం అమలు చేసింది. ఈ మేరకు రేషన్ కార్డులపై రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కొత్త రేషన్ కార్డులను ఈ నెల26 నుంచి జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపనుంది. మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్?బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## నత్తనడకన మానేరు రివర్ ఫ్రంట్ పనులు

**కరీంనగర్ :** జిల్లాల పునఃర్విభజనతో చారిత్రక, పర్యాటక ప్రాధాన్యతను కోల్పోయిన కరీంనగర్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గత ప్రభుత్వం మానేర్ రివర్ ఫ్రంట్ మంజూరు చేసింది. 470 కోట్లు మంజూరు చేసి మానేర్ తీరాన్ని మరో సబర్మతిలా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందించింది. మానేర్ వాగులో బోటింగ్, థీమ్ పార్క్, ఎల్ఎండీలో కేసీఆర్ ఐలాండ్ ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. రివర్ ఫ్రంట్ పనులు చేపట్టి ఏడాది లో పూర్తి చేయాలని సంకల్పించారు. అంతలోనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో మణిహారం అనుకున్న మానేర్ రివర్ ఫ్రంట్ పనులు మరుగునపడ్డాయి. మానేర్ నది ప్రధాన గేట్ల దిగువన దాదాపు 3 కి.మీ మేర నిర్మించే మానేర్ రివర్‌ంట్ ఫ్రంట్ పనుల ప్రగతిలో ఆరంభ శూనత్వమనేది స్పష్టంగా కనిపిస్తోంది. దాని నిర్మాణానికి రూ. 470 కోట్లను వెచ్చించాలనుకున్నారు. నీటిపారుదల, పర్యాటక శాఖలు నిర్మాణ బాధ్యతలు చేపట్టాయి. ఇరువైపులా మట్టి, రాళ్లను నింపే పని మాత్రమే పూర్తయింది. మొదటి దశ పనుల్లో భాగంగా దాదాపు 74 శాతం పని పూర్తయినట్లు అధి కారులు చెబుతున్నారు. ఇందుకోసం రూ. 201 కోట్లు ఖర్చు చేశారు. ఈ ఏడాది మే నాటికి ఈ మొదటి దశ పనులు పూర్తికావాల్సి ఉండగా.. వచ్చే ఏడాది నాటికి కొలిక్కి వచ్చే వీలుంది. మానేర్ డ్యామ్ గేట్ల నుంచి చేగుర్తి వరకు ఐదు చెక్ డ్యామ్ లు నిర్మించి 12 ఫీట్ల వరకు నీటి నిల్వచేసి ఓటింగ్ ఏర్పాటు చేయాలని మానేర్ రివర్ ఫ్రంట్ లక్ష్యం. ఈ చెక్ డ్యామ్ లు ఆరు నెలల కిందటే పూర్తి చేయాలి. సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఇనుప చువ్వలు ఉండిపోయాయి. పిల్లర్ల నిర్మాణాన్ని ఇంకా చేపట్టాల్సి ఉంది. మొత్తంగా 15 ఫిల్లర్లలో ఒకదాన్ని మాత్రం సిమెంట్ తో నిర్మించి వదిలేశారు. దీన్ని పూర్తి చేస్తేనే పర్యాటకుల ఆహ్లాదానికి అవకాశం ఉంటుంది. పైగా ఇరువైపులా నిర్మించిన మట్టి కట్టలో ఒకవైపు 32 బ్లాక్స్ పూర్తి కాగా, మరో వైపు ఇంకా సగం మట్టి, రాళ్లు నింపాల్సి ఉంది. ఇటీవల మళ్లీ మిగులు పనుల కోసం రూ. 234 కోట్లు విడుదలయ్యాయి. వీటితో రెండో దశ పనులను చేపట్టబోతున్నారు. గతంలో నిర్మించకుండా వదిలేసిన మురుగు, వరదకాలువల కోసం రూ. 60 కోట్లు వెచ్చించబోతున్నారు.

# ఇస్రో కిరీటంలో మరో కలికితురాయి

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, ఇస్రో) ఘనమైన కిరీటంలో మరో కలికితురాయి చేరి మురిసింది. భవ్య భారతం మరో చారిత్రక అంతరిక్ష విజయం సగర్వంగా స్వంతం చేసుకుంది. 2024 ముగుస్తున్న శుభ గడియల్లో ఇస్రో ప్రయోగించిన 99వ పిఎస్ఎల్వి-సి60 మానవరహిత అంతరిక్ష ఉపగ్రహాల అనుసంధాన (స్పేస్ డాకింగ్ ఎక్స్‌పరిమెంట్ మిషన్, స్పెడెక్స్) మిషన్‌ను 07 డిసెంబర్ 2024న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించగా 16 జనవరి 2025 వేకువ జామున అనుసంధాన లక్ష్యాన్ని ఛేదించడంలో విజయం సాధించిన అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన 4వ దేశంగా చేరడం ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలుస్తున్నది. ఈ అంతరిక్ష ఉపగ్రహ అనుసంధాన ప్రక్రియ విజయవంతం కావడంతో రానున్న రోజుల్లో ఇస్రో చేపట్టబోయే భారీ అంతరిక్ష యాత్రలకు కీలక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టనున్నది. స్పెడెక్స్ మిషన్ ద్వారా ఒక్కొక్కటి 220 కేజీల బరువు కలిగిన రెండు స్పేస్‌క్రాఫ్ట్ లేదా వ్యోమనౌకలను పిఎస్ఎల్వి రాకెట్ సహాయంతో భూమికి 475 కిమీ దూరంలో ఒకే కక్ష్యలో ఒక్కొక్క దానికి 15 కిమీ దూరం ఉండే విధంగా ప్రవేశపెట్టారు. ఈ రెండు స్పేస్‌క్రాఫ్టుల్లో ఒక దానిని 'టార్గెట్' అని, రెండవ దానిని 'చేజర్' అని పిలుస్తారు. ఈ రెండు వ్యోమనౌకలు 16 జనవరి 2025 ఉదయ వేళ వేగ నియంత్రణతో పరస్పరం దగ్గరకు తీసుకువచ్చి అనుసంధానం కావడంతో ఛేజర్ నెమ్మదిగా టార్గెట్‌కు చేరువై రెండు ఉపగ్రహాలు అనుసంధాన ప్రక్రియ పూర్తి కావడంతో స్పెడెక్స్ ప్రయోగం విజయవంతం అయినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు సగర్వంగా ప్రకటించారు. స్పేస్‌క్రాఫ్టుల అనుసంధాన ప్రక్రియ టెక్నాలజీ పునాదిగా రానున్న రోజుల్లో అనేక అత్యాధునిక అంతరిక్ష సవాళ్లను అధిగమించడానికి మార్గం సుగమం అయినట్లు వివరిస్తున్నారు. స్పెడెక్స్ ప్రయోగాలతో ఉపగ్రహాల రిపేరింగ్ లేదా సర్వీసింగ్, 2035 నాటికి అంతరిక్షంలో "భారతీయ అంతరిక్ష స్టేషన్" ఏర్పాటు, చంద్ర మండల సాంపిల్స్ తీసుకురావడం, ఒక ఉపగ్రహం లేదా వ్యోమనౌక నుంచి మరో దానికి మెటీరియల్ బదిలీ చేయడం, ఒక స్పేస్‌క్రాఫ్ట్ నుంచి మరో స్పేస్‌క్రాఫ్ట్‌లోకి మానవుల బదిలీ, విద్యుత్ శక్తి బదిలీ, చంద్ర మండలంపై ప్రయోగాలను ముమ్మరంగా చేయడం, వ్యోమనౌకలకు ఇంధనం అందించడం, వ్యోమనౌకల జీవితకాలాలను పెంచడం, బహురాకెట్ల ప్రయోగాలను సులభంగా చేయడం, మేక్రోగ్రావిటీలో భారీ మౌళిక వనరులను అసెంబ్లింగ్ చేయడం, ప్రైవేట్ భాగస్వామ్యాలతో అంతరిక్ష ప్రయోగాలకు ఊపిరులూదడం లాంటి అత్యాధునిక అంతరిక్ష ప్రయోగాలకు ప్రయోజనాలు చేకూరనుంది. 2023లో "చంద్రయాన్-3" ప్రయోగంతో ఎవరూ ప్రయత్నించని చంద్ర మండల దక్షిణ ధృవంపై వ్యోమనౌక కాలుమోపడంతో ఆ ఘనత సాధించిన నాలుగవ దేశంగా కీర్తిని గడించడం చూసాం, హర్షాతిరేకాలు వ్యక్తం చేసాం. అదే ఊపులో 2024సో ఇస్రో చేసిన అంతరిక్ష ప్రయోగాల్లో అంతర్జాతీయ అంతరిక్ష ప్రయోగాల యాత్రలో భారతం తన స్థానాన్ని పదిలపరుచుకోవడం సంతోషదాయకం. 2024లో ఇస్రో ప్రయోగించిన ముఖ్య ప్రయోగాల్లో ఎక్స్-రే అధ్యయన పిఎస్ఎల్వి-సి58, సౌర అధ్యయనానికి ఉద్దేశించిన ఆదిత్య-ఎల్1 హారంలో ఆర్బిట్, అత్యాధునిక వాతావరణ అంచనాకు ప్రయోగించిన జిఎస్ఎల్వి-ఎఫ్14/ఇన్సాట్-3డిఎస్, విపత్తు/ పర్యావరణ నిర్వహణకు ఈఓఎస్-08, సమాచార వితరణకు జిఎస్ఏటి-ఎన్2లతో పాటు ఏడాది చివరన విజయవంతంగా ప్రయోగించిన 99వ ఇస్రో ప్రయోగం "స్పెడెక్స్" ఉపగ్రహ అనుసంధాన ప్రయోగాలు భారత అంతరిక్ష పరిశోధనలకు మచ్చుతునకలుగా నిలుస్తున్నాయి. 2025 జనవరి చివర వారంలో ఇస్రో ప్రయోగించనున్న 100వ జిఎస్ఎల్వివిఎంకె-2 రాకెట్ మన ఇస్రో విజయ ప్రస్థానాన్ని కొనసాగించనుంది. 2028లో తొలి వీనస్ మిషన్ చేపట్టేందుకు ఇస్రో ఏర్పాట్లు చేస్తున్నది. 2027లో నిర్వహించనున్న మరో చంద్రయాన్-4 ప్రోగ్రామ్ ద్వారా చంద్ర మండలంపై సాంపుల్స్ సేకరించి మరో ఉపగ్రహ అనుసంధానంతో వాటిని తీసుకురానున్నారు. భారత అంతరిక్ష చరిత్రలో మరో వినూత్న అధ్యాయానికి తెర లేపిన ఇస్రో రానున్న రోజుల్లో పలు అత్యాధునిక సాంకేతిక కలిగిన ఉపగ్రహాల ప్రయోగంతో ప్రపంచ దేశాలను అబ్బుర పరచాలని, 2035 నాటికి మనదైన భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, నేటి డాకింగ్ ప్రయోగాలతో రేపటి అంతరిక్ష యాత్ర కొత్తపుంతలు తొక్కాలని కోరుకుందాం. స్పెడెక్స్ ప్రయోగం విజయవంతం కావడంలో అహర్నిషలు కృషి చేసిన శాస్త్రవేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలియజేద్దాం.




# నటపరిపాలనా సార్వభౌముడు ఎన్‌టిఆర్



తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో, ప్రేమతో, ముద్దుగా పిలుచుకునే నందమూరి తారక రామారావు, అటు సినీరంగంలో అటు రాజకీయ రంగంలో మకుట రహిత మహారాజుగా ఖ్యాతిని ఆర్జించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. నటనకే పరిమితం కాక, పలు చిత్రాలను నిర్మించి, మరి ఎన్నింటికో దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. సినీ కళామతల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకొని, రాజకీయ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది మాసాల్లోనే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించి, హస్తానికి అధికారాన్ని గతం చేసి, తెలుగుదేశం పక్షాన హస్తగతం చేసుకున్నారు. మూడు విడతలుగా ఏడు సంవత్సరాల పాటు అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగు భాషకు, తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, అఖిలాంధ్ర అందాల నటుడు నందమూరి తారక రాముడు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయునిగా వెలుగొందారు ఆయన. ఎన్టీఆర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు"గా ఖ్యాతిగాంచారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సుయోధనుడు రావణుని వంటి పౌరాణిక పాత్రల తో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద చిత్రాలలో విభిన్న పాత్రలను పోషించారు. సాటిలేని మేటిగా "చిత్రసీమ రారాజుగా భాసిల్లిన స్థితప్రజ్ఞులు రామారావు, 44 ఏళ్ల సినీ ప్రస్థానంలో, 13 చారిత్రక, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలతో పాటు పలు తెలుగు, తమిళ చలన చిత్రాలలో విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది మాసాల కాల వ్యవధి లోనే, అప్పటి వరకు అప్రతిహతంగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పగ్గాలు చేత బుచ్చుకుని, ఎనిమిదేళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో స్థిర స్థానం పొందారు. 1923 మే న కృష్ణాజిల్లా పామూరు మండలం నిమ్మకూరులో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించి, తారక రాముని"గా నామాంకితులై, విజయవాడ మున్సిపల్ స్కూల్లో, తర్వాత ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో చదివారు. "కవి సామ్రాట్" విశ్వనాథ సత్య నారాయణ తెలుగు భాష ఉపాధ్యాయునిగా రామారావుకు "ఆడ వేషం" వేసే అవకాశం కల్పిస్తే, మీసాలు తీయకనే నటించి, "మీసాల నాగమ్మ" పిలువ బడ్డారు. విద్యాభ్యాస సమయంలో ఆస్తి హరించుకు పోగా, కొద్ది రోజులు పాల వ్యాపారం, కిరాణా షాపు, ఒక ముద్రణాలయాన్ని నడిపారు. 1942 లో మేనరికంగా బసవ తారకంను వివాహ మాడారు. నాటి ప్రఖ్యాత నటులు "కొంగర జగ్గయ్య, రక్త కన్నీరు నాగభూషణం, కె.వి.ఎస్. ముక్కామల" లాంటి నటులతో "నేషనల్ ఆర్ట్ థియేటర్" నాటక సంస్థను స్థాపించారు. తర్వాత కాలంలో సదరు సంస్థ కొన్ని చిత్రాలు కూడా తీసింది. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ, కుమారులు కాగా, పురంధరేశ్వరి, భువనేశ్వరి, ఉమా మహేశ్వరి కూతుళ్ళు కలిగారు. 1947లో పట్టభద్రులై మద్రాసు సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి 1100 మందికి, ఏడుగురిలో ఎంపికై సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొంది, తన కార్యక్షేత్రం సినీ రంగంగా ఎంచి, ఉద్యోగాన్ని వదిలారు. ప్రముఖ సినీ నిర్మాత బి.ఎ.సుబ్బారావు రామారావును మద్రాసు పిలిపించి, "పల్లెటూరి పిల్ల" చిత్రంలో కథానాయకుడి పాత్రను 116 రూపాయల పారితోషకం అందించారు. అయితే 1949 లో విడుదలైన "మన దేశం" ఎన్టీఆర్ కెమెరా ముందు నిలిచిన తొలి చిత్రం అయింది. తర్వాత దర్శకుడు యోగానంద్ కలిసి మద్రాసులో చిన్న గదికి మకాం మార్చారు. 1951లో నటించిన, నాటికీ నేటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిన పాతాళభైరవి" చిత్రం. 10 కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకుంది. 1956 లో లిమాయాబజార్' చిత్రానికి ఎన్టీఆర్ తీసుకున్న 7500 రూపాయల పారితోషికం నాడు అత్యధికం. తర్వాత భూకైలాస్" "వెంకటేశ్వర మహత్యం" భారీ విజయాలు సాధించగా, "శ్రీమద్విరాటపర్వం"లో ఐదు పాత్రలు పోషించి ఔరా అనిపించు కున్నారు. 1952 నుండి ఎన్టీఆర్ పారితోషికం లక్షల్లోకి చేరింది. "లవకుశ", "సీతారామ కళ్యాణం", "దాన వీర శూర కర్ణ", "నర్తనశాల", "విశ్వామిత్ర" లాంటి చిత్ర రాజాలు, ఆయన నటనకు కలికి తురాయిలుగా నిలిచాయి. "న భూతో న భవిష్యతి" అనిపించాయి. "అడవి రాముడు" "యమగోల" బాక్సాఫీసు విజయాలు సాధించాయి. చిత్ర సీమలో రారాజుగా ఉన్న ఎన్టీఆర్ "ప్రజా సేవ" వైపు తమ దృష్టిని మరల్చారు. 1978లో రాష్ట్ర కాంగ్రెస్ లో కుమ్ములాటలు, ఐదేళ్లలో 4గురు సీఎంలు మారడం, ఢిల్లీలో అధిష్టాన నిర్ణయానుసారం, సీఎంలు ఎన్నుకోబడిన సాంప్రదాయం, కాంగ్రెసు ప్రతిష్టను దిగజార్చడం జరిగింది. ఈ క్రమంలోనే 1982 మార్చి 21న హైదరాబాద్ కు చేరి, మార్చి 29 సాయంత్రం, రాజకీయ పార్టీని స్థాపించ నున్నట్లు ప్రకటించి, "తెలుగుదేశం" అని పేరు ఖాయం చేశారు. తన "చేవ్రోలెట్" కారునే "చైతన్య రథం"గా మార్పించి, దానిపై నలు మూలలా ఆంధ్రదేశ మంతటా పర్యటించి, ప్రచారం చేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో, ప్రజల మనోభావాలను ప్రభావితం చేసి "ఢిల్లీలో తాకట్టు పెట్టిన ఆత్మగౌరవ పునరుద్ధరణ" పార్టీ లక్ష్యమని చాటి, ఎన్నికల బరిలో దిగి సర్వం తానే అయి, ప్రజాకర్షణతో, ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ప్రసంగాలతో ప్రజా మద్దతు పొందారు. 1983 జనవరి 7న ప్రకటిత శాసన సభ ఫలితాలలో, 199 స్థానాలను సునాయాసంగా గెలుచుకొని, 97 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు బ్రేక్ వేయ గలిగారు. టిడిపి వ్యవస్థాపక నేతలలో ఒకరైన నాదెండ్ల భాస్కర్ రావు, 1986 ఆగస్టు 16న, నాటి దేశ ప్రధాని ఇందిర, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రాంలాల్ సహకారంతో, ఎన్టీఆర్ ను పదవీచ్యుతుని గావించి, అధికారం హస్తగతం చేసుకోగా, ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమ ఫలితంగా, సెప్టెంబర్ 16న తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయినారు. ఎన్టీఆర్ ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితాలను ప్రసాదించారు. విడిపోయిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా బాబునాయుడు, దివంగత ఎన్టీఆర్ మంత్రివర్గంలో పని చేసిన వారే కావడం విశేషం. 1985 జూన్ 1న శాసన మండలి రద్దు, హుస్సేన్ సాగర్ కట్టపై ప్రసిద్ధుల విగ్రహాల ఏర్పాట్లు, సినిమా థియేటర్లకు స్లాబ్ విధానం, 1989 లో మొత్తం మంత్రివర్గాన్ని ఏకపక్షంగా రద్దుపరచి, కొత్త మంత్రి మండలి ఏర్పాటు, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటులో కీలక పాత్ర, రెండు రూపాయల కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్య నిషేధం, స్త్రీలకు ఆస్తిలో వాటా 1991 నంద్యాలలో గౌరవ సూచకంగా, నాటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు పోటీ పెట్టక పోవడం, 1989... 1994 మధ్య ప్రతిపక్ష పార్టీ నేతగా వ్యవహరించడం, 1993లో లక్ష్మీపార్వతిని వివాహ మాడటం, ఆమె సహచర్యం, తారకరాముని రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యాతి ముఖ్య అంశాలుగా మిగిలాయి.

# హిందీ సాహిత్య దిగ్గజం

డాక్టర్ హరివంశ్ రాయ్ బచ్చన్ ( 1907 నవంబరు 27 - 2003 జనవరి 18) 20 వ శతాబ్దం ప్రారంభంలో హిందీ సాహిత్యంలోని నయీ కవితా సాహిత్య ఉద్యమం లోని భారతీయ కవి. హిందీ సాహిత్యంలో సాటిలేని వారసత్వా న్ని మిగిల్చిన సాహిత్య దిగ్గజం ఆయన. 20వ శతాబ్దపు ఛాయా వాద ఉద్యమం మార్గదర్శకునిగా పరిగణించబడే హరివంశ్ రాయ్ బచ్చన్ గురించి ప్రస్తావించ కుండా హిందీ సాహిత్యం గురించి ప్రస్తావించడం సాధ్యం కాదు. 60 సంవత్స రాల పాటు సాగిన సాహిత్య జీవితంతో, బచ్చన్ 30కి పైగా కవితలు రాశారు. ప్రతి ఒక్కటి శక్తివంతమైన చిత్రాలతో, సమ కాలీన సామాజిక, రాజకీయ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉన్నాయి. హరివంశ్ రాయ్ బచ్చన్ బ్రిటిష్ ఇండియా లోని యునైటెడ్ ప్రావి న్సెస్ ఆఫ్ ఆగ్రా లోని ప్రతాప్ గఢ్ జిల్లాకు చెందిన బాబు పట్టి గ్రామం లో కాయస్థ కులంలోని శ్రీవాస్తవ వంశానికి చెందిన అవధి భారతీయ హిందూ కుటుంబంలో నవంబర్ 27, 1907న జన్మించారు. ఆయన ముందు శ్యామాను వివాహం చేసుకోగా, ఆమె త్వరగా మరణించడంతో మళ్లీ తేజీ బచ్చన్‌ను వివాహం చేసుకున్నారు. అనేక ప్రసిద్ధ కవితలు వ్రాసారు. సిల్సిలా (1981), ఆలాప్ (1977) మరియు ఫిర్ భీ (1972) అనే బాలీవుడ్ చిత్రాలలో గీత రచయి తగా కూడా పనిచేశారు. 1941 నుండి 1957 వరకు, అలహా బాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల విభాగంలో అధ్యాపకునిగా బోధించారు. ఆ తరువాత రెండు సంవత్స రాలు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన సెయింట్ కాథరీన్ కళా శాలలో ప్రఖ్యాత ఐరిష్ రచయిత డబ్ల్యూ.బి.యీట్స్ రచనలపై పి.హెచ్.డి చేసారు. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో పి హెచ్ డి చేసిన మొదటి భారతీయునిగా గుర్తింపు పొందారు. హరివంశ్ రాయ్ హిందీ కవిత్వం రాసేటప్పుడు సాధారణంగా సాంప్రదాయంగా ఉపయోగించే శ్రీవాస్తవ వంశ పేరుకు బదులుగా "బచ్చన్" (బాలుడు) అనే కలం పేరును ఉపయో గించారు. భారత దేశానికి తిరిగి వచ్చిన తరువాత, అలహాబాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల సాహిత్యం బోధించారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ అధికారులు వరుస దాడులు..

**శంషాబాద్ లో ప్రైవేట్ బస్సులపై మూడో రోజు ఆర్టీఏ దాడులు..**

**నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 12 బస్సులపై కేసులు..**



**శంషాబాద్,జనవరి 17**ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై మూడవ రోజు రవాణాశాఖ అధికారుల దాడులు చేస్తున్నారు. శంషాబాద్ టోల్ ప్లాజా వద్ద శుక్రవారం తెల్లవారుజాము నుంచి రంగారెడ్డి జిల్లా రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 12 బస్సులపై కేసులు నమోదు చేశారు.రంగారెడ్డి జిల్లా ఉపరవాణా శాఖ అధికారి సదానందం ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆర్టీఏ అధికారులు వెల్లడించారు. ప్రయాణీకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రవేటు ట్రావెల్స్ యజమానులకు అధికారులు చెక్ పెడుతున్నారు.ఫైర్ సేఫ్టీ కిట్,ఫస్ట్ అయిడ్ బాక్స్, ఎమర్జన్సీ డోర్ బ్రేక్ హామర్ లేకుండా బస్సులు నడుస్తున్నట్లు గుర్తించారు.అదేవిదంగా డబుల్ డ్రైవర్ లేకుండా బస్సులను నడుపుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల యాజమాన్యం ప్రయాణీకులతో పాటు అధిక లగేజ్ తరలిస్తున్న బస్సులపై సిరియస్ గా వ్యవహరిస్తున్నారు.

## ఇంట్లో గొడవపడి యువకుడు మృతి..




**కొల్చారం,జనవరి 17(సూర్యరేఖ)** ఇంట్లో గొడవపడి ఉరివేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం కృష్ణపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు కథనం ప్రకారం. గ్రామానికి చెందిన ఎంబరి లక్ష్మణ్ (23) హైదరాబాదులో కార్ డ్రైవింగ్ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొన్ని నెలల క్రితం తన చెల్లి కోసం అప్పులు కావడంతో మృతుడి తల్లి 2 గుంటల వ్యవసాయ భూమి అమ్మి అప్పులు తీర్చాలనుకుంది.కానీ కొడుకు నాకు కారు కావాలని గొడవ పెట్టుకున్నాడు. అందుకు తల్లి అంగీకరించకపోవడంతో రాత్రి అందరూ పడుకున్న సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.అర్ధరాత్రి తల్లి చూసేసరికి కొడుకు మృతి చెందాడు.తండ్రి కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందడంతో దాని పనులకు వెళ్తూ కూతురును కొడుకును పోషిస్తుంది.స్థానికులు గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి పంపించారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం..

సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ ఎస్ఈ.చంద్రశేఖర్

**ఎస్ఈ.చంద్రశేఖర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన 1104 ఉద్యోగ సంఘం నాయకులు..**






**మెహదీపట్నం,జనవరి 17(సూర్యరేఖ)** విద్యుత్ సైబర్ సిటీ సర్కిల్ సూపర్నెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ కు విద్యుత్ ఉద్యోగుల 1104 యూనియన్ నాయకులు శుక్రవారం మెహిదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలో గల విద్యుత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా 1104 యూనియన్ కంపెనీ అడిషనల్ సెక్రటరీ ఎం భాస్కర్ రెడ్డి వివిధ సమస్యలపైన ఎస్ఈ చంద్రశేఖర్ తో చర్చించారు.ఉద్యోగుల పదోన్నతులు,ఓబిడి మెటీరియల్స్,స్పాట్ బిల్లింగ్, ఫీల్డ్ సమస్యలపై వివరించారు.ఎస్ఈ చంద్రశేఖర్ దృష్టికి 1104 యూనియన్ కంపెనీ అడిషనల్ సెక్రటరీ ఎం.భాస్కర్ రెడ్డి తీసుకెళ్లిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల 1104 యూనియన్ సైబర్ సిటీ సర్కిల్ రీజినల్ ప్రెసిడెంట్ రామ్ మోహన్,రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్,సైబర్ సిటీ సర్కిల్ ఆఫీసు సెక్రటరీ గౌస్,రాజేష్,ఇబ్రహీంబాగ్ డివిజన్ ప్రెసిడెంట్ రత్నం,సెక్రటరీ మూర్తి,శంకర్ నాయక్,గచ్చి బౌలి డివిజన్ ప్రెసిడెంట్ లింగుస్వామి సెక్రటరీ రవికిరణ్,కొండాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ భిక్షపతి, సెక్రటరీ కుమార్, మధుసూదన్ రెడ్డి,సిహెచ్ రాజు, రాఘవేందర్ రెడ్డి,సంపత్ రెడ్డి,మురళీకృష్ణ, యాదగిరి, మాణిక్యం, మధుసూదన్ రెడ్డి,నర్సింగి, అరుణ,బిందు,కైరున్నిస ,నాయకులు,కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ లో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం బండబావి స్థలాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జనవరి 17 (సూర్యరేఖ)**దమీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ ఓల్డ్ మీర్పేట్ ఎన్టీఆర్ నగర్ లో మున్సిపల్ అధికారులతో కలిసి మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు విషయమై బండబావి స్థలాన్ని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,పన్నాల దేవేందర్ రెడ్డి,మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ ప్రాంతంలో ఇంత విశాలమైన స్థలం ఉందని,ఈ స్థలం అభివృద్ధి దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులతో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ గతంలో రోనాల్డ్ రాస్ బృందం సందర్శించిందని గుర్తు చేశారు.మల్లాపూర్ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో సహకారం అందించాలని కోరారు.మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు సంబంధించిన లెటర్స్ అన్ని జోనల్ కమిషనర్,ఎస్ఈ లకు అందించామని,ఈ విషయంలో సహకారం అందిస్తే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,ప్రాజెక్ట్స్ నుండి డీఈ రవీందర్,డీఈ ఉమా మహేశ్వరి, మెయింటెనెన్స్ నుండి డీఈ రూప, ఏ.ఈ లింగారావు,ఏ.ఈ. భారత్,వర్క్ ఇన్స్పెక్టర్ చారి,స్థానిక నాయకులు కటార్ల భాస్కర్, నరసింహ గౌడ్, భానురి రాకేష్,వేణు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటచారి, రామకృష్ణ, వాసుచారి, రంగు ప్రసాద్, రాజు, శ్రీనివాస్, శ్యామ్, విజయ్, అంజి, నిసార్ అహ్మద్ గోరి, సంజయ్, కృష్ణ, ప్రవీణ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉప్పల్ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు







**ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా యువజన అధికారి ఐజయ్య,ఉప్పల్ ఎంవిఐ.కే,రవీందర్ రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి**



**ఉప్పల్,జనవరి17(సూర్యరేఖ)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ ఎన్ఎస్ఎస్,ఎన్ వై కె ఎస్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో వాలంటీర్లకుల,విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె. రవిందర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా యువజనాధికారి ఐజయ్య ,ఉప్పల్ ట్రాఫిక్ సిఐ జి.లక్ష్మిమాధవి లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ సంస్థ ఎఎస్ఐ పి.సోమనాథ్ పిపిటిలు, వీడియోలతో శిక్షణా కార్యక్రమం నిర్వహించగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు.ముఖ్య అతిథి ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.రవిందర్ రెడ్డి మాట్లాడుతూ. వేగం కన్నా ప్రాణం ముఖ్యమని గుర్తుంచుకోవాలని,మద్యం సేవించి,సెల్ ఫోన్ లో మాట్లాడుతూ...వాహనాలు నడపరాదని కోరారు.ఉప్పల్ ట్రాఫిక్ సిఐ జి.లక్ష్మిమాధవి మాట్లాడుతూ అతివేగంగా,నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదనీ ట్రాఫిక్ నియంత్రణాధికారులకు సహకరించాలని కోరారు. శిక్షణ పొందిన వాలంటీర్లను వివిధ జంక్షన్ లలో ట్రాఫిక్ విధులలో వాడుకుంటామని తెలిపారు.ట్రాఫిక్ నియంత్రణ విధులలో సేవలు అందిస్తామని,అవగాహన కల్పిస్తామని హామీ ఇస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ.రవిప్రసాద్, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ తదితర అధ్యాపకులు, సెయింట్ పయస్ డిగ్రీ కళాశాల,శ్రేయస్ ఇంజనీరింగ్ కళాశాల,ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించిన తపస్?






**రామాయంపేట,జనవరి17(సూర్యరేఖ)** రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ బలపరిచిని ముగ్గురు అభ్యర్థులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్?) మద్దతు ప్రకటించింది.శుక్రవారం హయత్ నగర్ లో తపస్ రాష్ట్ర కమిటీ,జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి హన్మంతరావు, నవాత్ సురేష్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య,ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి, ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి తపస్ సమావేశానికి హాజరై ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశానికి బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. తనను ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభలో మాట్లాడేలా చేయడంలో తపస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.ఇప్పుడు బీజేపీ బలపరిచిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో మాట్లాడి సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ సమావేశంలో అభ్యర్థులు మల్క కొమరయ్య, సీ.అంజిరెడ్డి, పులి సరోత్తంరెడ్డి,ఏబీఆర్ ఎస్ ఎం ప్రతినిధులు లక్ష్మణ్ జీ,విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రావు,రాష్ట్ర పదాధికారులు నరేందర్ రావు, పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్,తెల్కలపల్లి పెంటయ్య, రామకృష్ణ రెడ్డిలు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..

**మండల కేంద్రంలో పార్టీ జండావిస్కకరణ..**



**కొల్చారం,జనవరి 17 (సూర్యరేఖ)** సిపిఎం రాష్ట్ర 4 వ మహా సభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ పిలుపునిచ్చారు.సిపిఎం పార్టీ రాష్ట్ర 4 వ మహాసభల సందర్భంగా కొల్చారం మండల కేంద్రం లో పార్టీ జండాను ఎగురవేసారి.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ మాట్లాడుతూ...జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న పార్టీ రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని,మహాసభల సందర్భంగా కొల్చారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని ఆమె అన్నారు.నాలుగు రోజులు పాటు జరిగే మహాసభలలో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ప్రజా,కార్మిక ,రైతు,వ్యవసాయ కార్మికుల పోరాటాలను సమీక్షించి ఫలితాలను చర్చించి గత పోరాట అనుభవాలతో భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందిస్తారని అన్నారు.కార్మిక,కర్షక,ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం కర్తవ్యాలను చర్చించి రూపొందిస్తారని అన్నారు. జనవరి 25వ తేదీన జరిగే పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభ బహిరంగ సభకు జిల్లా నుండి అత్యధికంగా కార్మికులు, కర్షకులు, ప్రజలు హాజరై మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు బాలరాజు,సురేష్,రవి, రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఓపెన్ జిమ్ లో పాడైపోయిన వ్యాయామ పరికరాలను బాగు చేయాలంటూ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా



**ఉప్పల్,జనవరి 17(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ శిల్పారామం వద్దగల ఓపెన్ జిమ్ లో వ్యాయామ పరికరాలను బాగు చేయాలంటూ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్,నాయకులు భీష్మాచారిలు మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు ఏర్పాటు చేసిన ఓపన్ జిమ్ లు మంచివే అయినప్పటికీ వాటిపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల అక్కడికి వచ్చే ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.శిల్పారామం వద్దగల ఓపెన్ జిమ్ చాలా పరికరాలు బేరింగ్ పోయి పనిచేయడం లేదు,చిన్న చెరువు నందుగల ఓపెన్ జిమ్ లో కొన్ని పరికరాలు పనిచేయడం లేదని పేర్కొన్నారు.నిరుపయోగంగా ఉన్నాయి కాబట్టి అధికారులు ఈ సమస్యను సీరియస్ గా తీసుకొని ఓపెన్ జిమ్ పరికరాలు బాగుచేసి నిత్యం వాటిపై పర్యవేక్షణ ఉండేలా టెక్నికల్ ఉద్యోగిని నియమించాలంటూ వారు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిహెచ్ మల్లేష్,షకీల్ వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## రేషన్ కార్డు కోసం ఎవరైనా డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయండి..

**రేషన్ కార్డు దరఖాస్తుల వెరిఫికేషన్ ను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**



**ఉప్పల్,జనవరి 17(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారంలో జరుగుతున్న రేషన్ కార్డు దరఖాస్తుదారుల పరిశీలన కార్యక్రమాన్ని సరస్వతి నగర్ కాలనీలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నాచారం డివిజన్ లో దరఖాస్తు చేసుకున్న సుమారు 689 మంది దరఖాస్తుదారుల ఇంటి వద్దకే వచ్చి అధికారులు వెరిఫికేషన్ చేస్తారని తెలియజేశారు. ఇందుకోసం ముగ్గురు అధికారులను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేశారు. ఎవరు కూడా వెరిఫికేషన్ కొరకు అధికారులకు వేరే ఇతర వ్యక్తులకు డబ్బులు అడిగినా లేదా ఎవరైనా డిమాండ్ చేసిన కార్పొరేటర్ కు ఫిర్యాదు చేయాలని ఎవ్వరు కూడా డబ్బులు ఇవ్వవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఇంజనీర్ సంతోష్,బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,జనవరి 17(సూర్యరేఖ)** తెలంగాణ మున్నూరుకాపు ముద్దు బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తీన్మార్ మల్లన్న చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రఘు పటేల్, నరేష్,ధనంజయ్,సుమిత్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కార్యక్రమాన్ని పరిశీలించిన జెడ్పీసీఈఓ ఎల్లయ్య





**నిజాంపేట,జనవరి17(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శుక్రవారం రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ,రెవెన్యూ అధికారుల ఫీల్డ్ వెరిఫికేషన్ డాటా కార్యక్రమాన్ని జడ్పీ సీఈఓ ఎల్లయ్య,పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి రైతు భరోసాకు అర్హులైన వారికి రేషన్ కార్డుల ప్రక్రియ సర్వే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఇట్టి ప్రక్రియను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఇంటికి వచ్చిన అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,అర్ఐ ప్రీతి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీలత,కార్యదర్శులు వెంకట నరసింహారెడ్డి,ప్రశాంత్ గౌడ్, సర్వేర్ ప్రశాంత్, పాల్గొన్నారు.

# ఖాసీంపూర్ తండాలో ఘనంగా భోగ్ బండార్ కార్యక్రమం





**నిజాంపేట,జనవరి17(సూర్యరేఖ)** మండల పరిధిలోని ఖాసీంపూర్ తాండలోని రెండు సేవాలాల్ మహారాజ్ ఆలయాలలో శుక్రవారం భోగ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రేమ్ సింగ్ మహారాజ్ హాజరయ్యారు.సేవాలాల్ మహారాజ్ ఆలయ పునర్మాణ పనులను ప్రేమ్ సింగ్,మహారాజ్ చేతుల ప్రారంభించి హెూమ కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి తండా ప్రజలు సాంప్రదాయ దుస్తులతో పెద్ద ఎత్తున హాజరై సేవాలాల్ మహారాజ్ కీ జై జగదంబ మాతాకీ జై అంటూ నినాదాలతో వారి భక్తిని చాటుకున్నారు. అలాగే ఫిబ్రవరి నెలలో జరిగే సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తాండ వాసులు విట్టల్ నాయక్, మైపాల్ నాయక్ ,కిసాన్ నాయక్,లచ్చిరామ్ నాయక్,, బాబు నాయక్, బాల్ సింగ్ నాయక్,ధరవత్ రామచందర్ నాయక్, లౌడ్య రాంచందర్ నాయక్, హన్మనాయక్, మోతిరాం నాయక్, దేవేందర్ నాయక్, సేవానాయక్, రాజునాయక్, సుమన్ నాయక్,సుభాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నంలో మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన..**

**ఇబ్రహింపట్నం,జనవరి17(సూర్యరేఖ)**ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి పార్టీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణనికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి భూమి పూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ...ఇల్లులేని ప్రతీ పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ పేద వారికి ఇళ్ళు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదని మొదటి విడతలో 3500 ఇళ్లను నిర్మించి ప్రతీ గ్రామంలో నిజమైన పేద వారిని గుర్తించి ఇల్లు అందిస్తామన్నారు. ఎన్నికల సమయంలో మేము ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందిస్తామన్నారు.ఇంటి నమూనాను మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు కప్పరి స్రవంతి చందు,మర్రి నిరంజన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్




కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, మాజీ ఎంపీ పీరాచర్ల వెంకటేశ్వర్లు,జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్,అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మహాసభలను విజయవంతం చేయాలి.

**రామయంపేట,జనవరి17(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లాలో జరగనున్న సిపిఎం 4వ మహా సభలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి తెలిపారు.జిల్లా ఉపాధ్యక్షురాలు ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలో సిపిఎం పార్టీ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన రైతులకు రుణమాఫీ సరిగ్గా చేయడం లేదన్నారు.గ్రామాలలో జిల్లాలో కార్మికులకు కనీస వేతనాలు కూడా పెంచడం లేదన్నారు.వీటన్నిటి విషయంలో నిరుపేదల ప్రజల కోసం సంగారెడ్డి జిల్లాలో ఈనెల 25 నుండి 28 వరకు మూడు రోజుల పాటు జరిగే సిపిఎం మహా సభలను జిల్లాలోని కార్మికులు, కర్షకులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## దహన సంస్కారాల కొరకై ఆర్థిక సాయం..



**నిజాంపేట,జనవరి17(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామానికి చెందిన మైసయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ప్రముఖ సంఘ సేవకులు ముత్యాల సత్యనారాయణ రెడ్డి,శుక్రవారం మృతుని దహన సంస్కారాల కొరకై రూ.5 వేలు, క్వింటాల్ బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు.పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సత్యనారాయణరెడ్డి,కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్యాల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ గౌడ్, అశోక్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని అర్ధనగ్న ప్రదర్శన..



**నిజాంపేట,జనవరి17(సూర్యరేఖ)** నస్కల్ రోడ్డు నిర్మాణ పనులకై ఏడవ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా గ్రామస్తులు అర్ధ నగ్న ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత రెండు సంవత్సరాల నుండి రోడ్డు పనులు ప్రారంభించ కపోవడంతో నిత్యం ప్రమాదాలకు గురవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు.గ్రామంలోకి ఆటోలు బస్సులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు.ఈ కార్యక్రమంలోఎల్లం యాదవ్,దుభాషి సంజీవ్,సిఆర్పి రాజు,మెట్టు లింగం,దుర్గయ్య, మంగళి నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**మాటూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మక్సూద్ మియా..**



**అందోల్,జనవరి17(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మాటూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను శుక్రవారం అందజేశారు.కేరిమల్లేష్ కు సీఎం సహాయనిది చెక్కు రూ.60 వేలు చెక్కును మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్షుద్ చెక్కును అందించారు.విరితో పాటు మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ పతుర్,షబ్బీ సాబ్,అక్బర్ సాబ్, బిక్కప్ప,షబ్బీర్ సాబ్,చరంజీవి,మహేష్ కంజామల్పూర్,కాంగ్రెస్ నాయకులు భాగరెడ్డి, నర్సింలు,పాల్గొన్నారు


## మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి దివ్యాంగులు..



**రామాయంపేట,జనవరి17(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఈనెల 25వ తేదిన రామాయంపేట పట్టణనికి వస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ మందకృష్ణ మాదిగకి మెదక్ జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి తరపున హెచ్ పిఎస్ఎ జిల్లా అధ్యక్షుడు పాండు మెదక్ జిల్లా దివ్యాంగుల కుటుంబ సంఘం అధ్యక్షుడు కుమ్మరి కుమార్ ఎస్సీ వర్గీకరణ విషయంలో తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ ఉపకులాల నాయకులు,దివ్యాంగులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాండు,జిల్లా దివ్యాంగుల కుటుంబ సంఘం అధ్యక్షుడు కుమ్మరి కుమార్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు రమేష్,గౌరవ అధ్యక్షులు గంగాపురం సంజీవ్, పాతూరు శ్రీనివాస్,తొంటావాలి ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 18 జనవరి 2025

# ప్రముఖులకు శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేసిన రేగళ్ల సతీష్ రెడ్డి


**ఉప్పల్,జనవరి17(సూర్యరేఖ)**శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ తొలి మేయర్ బొంతు రామ్మోహన్, కీసరగుట్ట చైర్మన్ తటాకం నారాయణశర్మ,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,పజ్జూరి పావని రెడ్డి, బండారి అఖిల్ రెడ్డి, బిజెపి రూపా సుధాకర్ రెడ్డి, అధికారులకు,మిత్రులకు సాయిమల అయ్యప్ప దేవాలయం చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో షేర్ మణెమ్మ,కొప్పుల కుమార్, సిహెచ్. బాలనరసింహా వంశరాజ్,మధు, బాలకృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో పోటీ చేసేందుకు సగరులు సమాయత్తం కావాలి.




**మెదక్ జిల్లా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర పిలుపు**

**రామాయంపేట,జనవరి17(సూర్యరేఖ)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు సగరులు సమాయత్తం కావాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు.మెదక్ జిల్లా సగర సంఘం కార్యవర్గ విస్తరణ సమావేశం శుక్రవారం ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం సమీపంలో జరిగింది.జిల్లా అధ్యక్షులు సంధిలా సాయిలు సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాని కి ముఖ్య అతిథిగా హాజరైన శేఖర్ సగర మాట్లాడుతూ. .రాజకీయంగా ముందడుగు వేయనంత కాలం ఆర్థికంగా వెనుకబాటుకు లోనవుతూనే ఉంటామని తెలిపారు. రాజకీయంలో మొదటి అడుగు స్థానిక సంస్థల ఎన్నికలేనని, సగరులు ఉన్న ప్రతి గ్రామంలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా,ఎంపీటీసిలుగా, కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లు గా తప్పకుండా పోటీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు సగరులు ఉన్న గ్రామాలలో సగరులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు అవకాశం కల్పించే పార్టీలకే భవిష్యత్తులో తమ మద్దతు ఉంటుందని, తమను విస్మరించే పార్టీలను భవిష్యత్తులో ఓడించడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.జిల్లాలో 21 మందితో కార్యవర్గ విస్తరణ చేపట్టారు. అనంతరం సగర సంఘం రాష్ట్ర కమిటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాత్రేయ సగర,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిలు బంగారి ఆంజనేయులు సగర,



రవి సగర,జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కునగేష్ సగర, కోశాధికారి ధ్యాప బాలకిషన్ సగర,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రామారపు యాదగిరి సగర, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు, సాగు నీరు అందించడానికి ప్రభుత్వం కృషి





**కృష్ణా జలాలపై 500 టీ.ఎం.సీ.లకు తగ్గేదేలే..**

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి**

**రాజేంద్రనగర్,జనవరి 17** సారవంతమైన నేల,సాగుకు అవసరమయ్యే నీరు, నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించినట్లయితే వారు బంగారు పంటలు పండిస్తారని, అందుకోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి అన్నారు.అందుకోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సహకారంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు నేతృత్వంలో కృషి జరుగుతుందన్నారు.తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ కేంద్ర సంఘం ఆద్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో 2025 అగ్రికల్చర్ డైరీ,క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను డాక్టర్ జి.చిన్నారెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ వెబ్సైట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ. ఆధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం కోసం రూ.54 వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు.ఫిబ్రవరి,మార్చి నెలలో ప్రవేశపెట్టనున్న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న అన్ని పథకాలను తిరిగి పునః ప్రారంభించడానికి ముఖ్యమంత్రి ఆలోచనలో ఉన్నారన్నారు. డ్రిప్ ఇరిగేషన్, పనిముట్లపై సబ్సిడీలు,పంటల భీమా పథకం లాంటి అనేక పథకాలను తిరిగి ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 66 లక్షల ఎకరాలలో వరి సాగు చేసి దేశంలోనే ఎక్కువ వరి ఉత్పత్తులను పండించిన రాష్ట్రంగా తెలంగాణ ప్రసిద్ధికెక్కిందన్నారు.రూ.50 లక్షల ఎకరాల పత్తి సాగు చేయడం కూడా తెలంగాణ కే దక్కిందన్నారు.వ్యవసాయ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని,వ్యవసాయ అధికారులకు కూడా ప్రమోషన్లు ఇవ్వడం జరుగతుందన్నారు. జిల్లాల వారిగా గతంలో ఆత్మ ప్రాజెక్టులలో ఉండే పోస్టులను తిరిగి నియమించేటట్లు ముఖ్యమంత్రి వ్యవసాయశాఖ మంత్రుల దృష్టికి తీసుకువెళతానన్నారు. రాష్ట్రంలో భూసార పరీక్షలు జరగడం లేదని అంటున్నారని, అలా కాకుండ రైతుకు అవసరమయ్యే భూసార పరీక్షలు,సాగుకు అవసరమయ్యే నీరు,నాణ్యమైన విత్తనాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యంగా ఉందన్నారు.భూసార పరీక్షలు నిర్వహించడంతో పాటు వర్మి కంపోస్ట్ ఎరువుల తయారీకి పశువుల పెంటను వాడుకునే విదంగా రైతులను చైతన్యం చేస్తామన్నారు.తెలంగాణ కు రావాల్సిన క్రిష్ణా జలాల సాధన కోసం ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారన్నారు. ప్రస్తుతం 299 టీఎంసీల క్రిష్ణా జలాలను మాత్రమే తెలంగాణకు ఇస్తున్నారని, 500 టీఎంసీ ల సాగు నీరు రాబట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వీటన్నింటిలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు బాగస్వాములు కావాలన్నారు. తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేసిన సూచనలు, సలహాలను వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనన్ని సమస్యలను పరిష్కరించడానికి చొరవ తీసుకుంటానని ప్రణాళిక సంఘం ఉపాద్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ చైర్మన్ బి.కృపాకర్ రెడ్డి, అద్యక్షులు డాక్టర్ డి.వైద్యనాథ్,ప్రధాన కార్యదర్శి జి.కృపాకర్ రెడ్డి, కోశాధికారి ఎన్.రవీందర్, సత్యనారాయణ, రంగారెడ్డి, కాంతారావు కె.అనురాధ, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి, మాజీ డీన్ విష్ణువర్ధన్ రెడ్డి,తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బొక్క విద్యాసాగర్ పాల్గొన్నారు.

## కీసర ఆలయ చైర్మన్ ను సన్మానించిన రేగళ్ల సతీష్ రెడ్డి..



**ఉప్పల్,జనవరి17(సూర్యరేఖ)** శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కీసరగుట్ట ఆలయ చైర్మన్ గా ప్రమాణస్వీకారం వేసిన తటాకం నారాయణ శర్మని శుక్రవారం సాయిమల అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ రేగళ్ళ సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. అనంతరం కీసరగుట్ట దేవాలయం ఈఓను రేగళ్ల సతీష్ రెడ్డి సన్మానించారు

## నిర్మల సీతారామన్ ను కలిసిన ఎంపీ అరవింద్



**కామారెడ్డి,జనవరి17 (సూర్యరేఖ)** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ఎంపీ అరవింద్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నిర్మల సీతారామన్ కార్యాలయంలో కలిసి భేటీ అయ్యారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ఇటీవల పరిమాణాలను వివరించారు. అదే విధంగా కొత్తగా ప్రారంభించబడిన జాతీయ పశువు బోర్డు పట్ల రాష్ట్రంలో జరుగుతున్న ఆనందోత్సవాలను నిర్మల సీతారామన్ కి ఎంపీ అరవింద్ వివరించారు.

## ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ కలిగి ఉండాలి..


**ఎస్సై మహేష్**



**కామారెడ్డి,జనవరి 17 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ తెలిపారు.రాజంపేట మండలాల్లో చైన్ స్నాచింగ్ ఘటనలు అనే పద్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో పోలీసులు నంబర్ పెట్టు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.ఈ సందర్భంగా నెంబర్ ప్లేటు లేని వాహనాలను పోలీసులు స్టేషన్ కు తీసుకువెళ్లి నంబర్ ప్లేట్ బిగింపజేసి పంపించారు. అలాగే ప్రతి వాహనదారుడు హెల్మెట్ పెట్టుకోవాలని ఎస్సై మహేష్ ప్రజలకు తెలియజేశారు.

## పరమేశ్వర్‌రెడ్డిని కలిసిన మల్లాపూర్ కురుమ సంఘం నాయకులు..





**ఉప్పల్,జనవరి17(సూర్యరేఖ)** మల్లాపూర్ కురుమ సంఘం నాయకులు ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం కురుమ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్‌లోని ఆయన ఇంటికి వచ్చారు.ఈ సందర్భంగా నాయకులు పరమేశ్వర్‌రెడ్డి కి తలపాగ చుట్టి ఘనంగా సత్కరించి కురుమల సంప్రదాయాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు పలు సమస్యలను పరమేశ్వర్ రెడ్డికి దృష్టికి తీసుకువచ్చారు.పరిష్కరించేందుకు శాయశక్తు లకు చేస్తానని కురుమ సంఘం నాయకులకు ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కురుమ సంఘం నాయకులు బెల్లం గట్టయ్య,బెల్లం బక్కయ్య ,పర్వతాలు ,చిగుర్ల శ్రీనివాస్ ,బర్మ చంద్రశేఖర్ ,వీరేష్ ,వీరాస్వామి,శ్రీశైలం ,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే..




**ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటాం..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి,జనవరి17(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎలిగేడు మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన 30 మంది కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 30,03,480.రూపాయల విలువ గల చెక్కులను పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. ఇందిరమ్మ పాలనలోనే ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని, నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం వచ్చిన తనను నేరుగా సంప్రదించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి,సంతోష్ రావు, తాహసిల్దార్ బషీరుద్దీన్,ఎంపీడీవో భాస్కర్ రావు, హర్షణపెల్లి వెంకటేశ్వర్ రావు,బూర్ల సత్యనారాయణ,నరహరి సుధాకర్ రెడ్డి,అమ్ముల రమేష్, పర్శరాములు, కుమార్, సత్యనారాయణ, వెంకటేష్, తిరుపతి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# నగరంలో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలి.




**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**

**రామగుండం/పెద్దపల్లి,జనవరి17(సూర్యరేఖ)** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తెలిపారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.విటల్ నగరలో ప్రమాదకరంగా పగుళ్లు చూపిన వంతెన పరిశీలించిన అదనప కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గౌతమి నగర్ లోని కాంపోస్టు యార్డ్,డ్రై రిసోర్సెస్ సెంటర్ ను పరిశీలించారు.తడి చెత్తతో కంపోస్ట్ తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ పారిశుధ్య వాహన చోదకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ ...ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్షేత్రస్థాయిలో ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు.సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పడ వేయకుండా డంపింగ్ యార్డ్ కు రవాణా చేయాలని అన్నారు.ప్రభుత్వ ఉత్తర్వులకు ప్రకారం పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన ఉపకరణాలు దుస్తులు వగైరా వెంటనే అందజేయాలని అధికారులను అదుపు కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రామలింగ,ఈఈ రామన్,సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం,సునీల్ రాథోడ్,పర్యావరణ ఇంజనీరింగ్ మధుకర్,అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మాతా శిశు ఆస్పత్రిపై మంత్రికి నిర్లక్ష్యం ఎందుకో




**-ఓట్లు వేసి మంత్రిగా చేసిన మంథని ప్రజల కష్టాలు తీర్చరా.**

**-రెండు నెలలుగా డాక్టర్‌ను నియమించలేని దుస్థితి సర్కారుది.**

**-ఇందిరమ్మ పాలన అంటే ఎమర్జెన్సీ పాలనే కన్పిస్తోంది.**

**-మెరుగైన వైద్య సేవలందించిన చరిత్ర బీఆర్ఎస్ సర్కార్‌ది.**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**

**పెద్దపల్లి,జనవరి17(సూర్యరేఖ):** ఆడబిడ్డల కాన్పు తల్లిదండ్రులకు భారం కాకూడదనే గొప్ప ఆలోచనతో ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాతా శిశు ఆస్పత్రి నిర్మాణం చేసి మెరుగైన సేవలు అందిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ ఆస్పత్రిపై మంత్రి నిర్లక్ష్యం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆరోపించారు.శుక్రవారం మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని ఆయన సందర్శించి ఆయా వార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో ఎంత మంది డాక్టర్లు ఉన్నారని,సిబ్బంది ఎంతమంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.రెండు మాసాలుగా గైనకాలిజిస్ట్ వైద్యుల నియామకం జరుగలేదని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..నిత్యం ముఖ్యమంత్రితో కలిసి తిరుగుతున్న మంథని ఎమ్మెల్యే తన సొంత నియోజకవర్గంలోని మాతా శిశు ఆస్పత్రిలో ఒక వైద్యుడిని నియమించకపోవడం దురదృష్టకరమన్నారు.ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి ఒక పెద్ద పదవి వస్తే ప్రజలు ఎంతో ఆనందిస్తారని,తమకు ఎంతోమేలు జరుగుతుందని ఆశిస్తారని,కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోందన్నారు.మంథని ప్రజల ఓట్లతో గెలిచి మంత్రిగా అయిన మంథని ఎమ్మెల్యే మంథని ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని,రెండు నెలలుగా మాతా శిశు ఆస్పత్రిలో ఒక గైనకాలజిస్ట్ డాక్టర్‌ను నియమించడంలో విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు.మంత్రి హోదాలో ఉండి ఈ ప్రాంత ప్రజలను పురోగతిలోకి తీసుకెళ్లాల్సి ఉండగా అందుకు భిన్నంగా తిరోగమనంలోకి తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు.మంథని ఎమ్మెల్యేను ఐదు సార్లు,ఆయన తండ్రిని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంథని ప్రజలను ఓట్ల యంత్రాలుగానే చూస్తున్నారే తప్ప వారి గురించి ఏనాడు ఆలోచన చేయలేదని అన్నారు.రెండు నెలలుగా వైద్యుడిని నియమించకపోవడం ఎవరి తప్పో ఆలోచన చేయాలన్నారు.తాము ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే వాటికి సరైన సమాధానం చెప్పకుండా కింది స్థాయి నాయకులతో తనను దూషించిపిస్తున్నారని,మాతా శిశు ఆస్పత్రి విషయంలో ఒక స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఆనాడు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథనిలో మాతా శిశు ఆస్పత్రిని మంజూరీ చేయించి నిర్మించామని,అటు తర్వాత వైద్యులను నియమించి ఈ ప్రాంత ఆడబిడ్డలకు కాన్పులు చేయించామని అన్నారు. సామాజిక వైద్యశాలలో ఆడబిడ్డలు కాన్పులై వేసవికాలంలో ఉక్కపోతతో ఇబ్బందులు పడుకుంటూ తన ఆడబిడ్డల్లా భావించి ఏసీలు పెట్టించామని,అలాగే మాతా శిశు ఆస్పత్రిలో కూలర్లు అందించామని ఆయన గుర్తు చేశారు. ఈనాడు మంథని ఎమ్మెల్యే మంత్రి అయ్యారని ఆస్పత్రికి మంచి రోజులు వచ్చాయని,మరిన్నిసౌకర్యాలు మెరుగుపడుతాయని భావిస్తే అందుకు భిన్నంగా ఆస్పత్రిని నిర్లక్ష్యంగా వదిలేశారని ఆయన వాపోయారు.ఒక వైద్యురాలు లేకపోవడంతో ఆస్పత్రిలో సుమారు 20 మంది సిబ్బంది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని,ఎంతో మంది ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చి డాక్టర్ లేక గోదావరిఖని,కరీంనగర్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంథనికి 30 కిలోమీటర్ల దూరంలోనే కలెక్టర్ కార్యాలయం ఉందని,అయినా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు.తరచూ ఈ ప్రాంతంలో పర్యటించే కలెక్టర్ మాతాశిశు ఆస్పత్రిలో వైద్యుల నియామకం ఎందుకు చేయడం లేదని ఆయన అన్నారు.ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే స్పందించి మాతా శిశు ఆస్పత్రిలో వెంటనే వైద్యురాలును నియమించి మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రేషన్ కార్డుల సర్వే పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య..



**రామయంపేట,జనవరి17 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలలో భాగంగా శుక్రవారం రేషన్ కార్డుల రీ సర్వే కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగా కోనాపూర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డుల రీ వెరిఫికేషన్ ఇంటింటికి చేస్తున్న సర్వేను జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య అధికారులు చేస్తున్న సర్వేను ఆకస్మికంగా గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాలలో ఉన్న నిరుపేద ప్రజలకు రేషన్ కార్డు లేని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ కార్డులు జారీ అవుతాయన్నారు.ఈ సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు.

## చెడు వ్యసనాలకు యువత గురికాకుండా కళాజత ద్వారా అవగాహన..



**రామయంపేట,జనవరి17(సూర్యరేఖ)** మెదక్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిజాంపేట, నందగోకుల్ గ్రామాలలో పౌర సంబంధాల కళాజాత బృందం ద్వారా రోడ్డు ప్రమాదానికి గురవుతు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.అదేవిదంగా గంజాయి మత్తులో చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న యువతరం మారాలని ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని సారధికళాకారులచే మాట,పాటలతో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యెల్ల సిద్ధులు,టీమ్ లీడర్ కారంగుల మాధవి,శివోల్ల కృష్ణ,బిట్ల ఎల్లయ్య, సందుర్ల శేఖర్,జింక దేవదాస్,టెక్మాల్ విజయ లక్ష్మి,ఆస రామారావు,కమ్మరి నరసయ్య, తుమ్మల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ..



**రామాయంపేట,జనవరి17 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా నార్సింగ్ మండల పరిధిలోని నర్సంపల్లి చిన్న తండాలో ఐదు లక్షల రూపాయలతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను అలాగే నర్సంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.వల్లూరు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు.అధికారులు అధికార పార్టీ కి కొమ్ము కాస్తున్నారనీ వారు పద్ధతి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిందం సబిత,మాజీ జడ్పీటీసీ సభ్యులు బాణాపురం కృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సుజాతా, మాజీ సర్పంచ్ బామ్మగారి భారతమ్మ సత్యం, చత్రియ నాయక్,ఆనందాస్ మహేశ్వరి నరేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమ్మరి బాబు, భూపతిరాజు,రోమాల రాజు,వహీద్ పాషానాయక్. కాలేరు యోగి,ముస్తాక్,తదితరులు పాల్గొన్నారు.

## భవానికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన స్పోర్ట్స్ అండ్ కల్చరల్ డే..

**రాజేంద్రనగర్,జనవరి17**




రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవానికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ డే కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీన నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ మేరకు అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ...గేమ్స్ కల్చరల్ ఆక్టివిటీస్ లో పాల్గొనడానికి అందరూ అర్హులేనని తెలిపారు. ప్రధానంగా పురుషులు చెస్,క్యారమ్స్, వాలీబాల్, టెన్నికాయిట్, వాకింగ్, మహిళలు టెన్నికాయిట్,మ్యూజికల్ చైర్, అంత్యాక్షరి, ఇతరాలు, చిన్నారులకు స్కిప్పింగ్, డ్రాయింగ్, సింగింగ్, డాన్సింగ్,లెమన్ స్పూన్, ఫాన్సీ డ్రెస్ వంటి కాల్చరల్ ఆక్టివిటీస్ ఉంటాయని నిర్వాహకులు వివరించారు.ఈ అవకాశాన్ని కాలనీవాసులు సద్వినియోగించుకోవాలని సూచించారు.ఈ నెల 19వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భవానికాలనీ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం ఉంటుందని వివరించారు.పాల్గొనదలచిన పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టాక అభివృద్ధిలో దూకుడు..






**వ్యవసాయ మార్కెట్లను అభివృద్ధి చేసేందుకు నూతన కమిటీల ఎంపిక..**
**వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**
**వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి మార్కెట్ కమిటీలు..**
**గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జనవరి16** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తూ అభివృద్ధి చేస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లకు కనీస మౌలిక వసతులను కల్పించేందుకు నూతన మార్కెట్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన వ్యాఖ్యానించారు.శుక్రవారం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.గడ్డం ప్రసాద్, టి.ప్రకాష్ గౌడ్ ల సమక్షంలో నూతన పాలక వర్గం చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన పాలకవర్గం సభ్యులకు ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.అర్హులైన వారికి సంక్షేమ పథకాలను చేరువ చేస్తూ అందరి మన్ననలను కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుందని తెలిపారు.గత పాలనలో వ్యవసాయం తిరోగమనంలో నడిచిందని అన్నారు.రైతులు ఎలాంటి పంటలు వేసిన వారికి కనీస మద్దతు ధర లభించక అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు.నేడు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేసి వ్యవసాయ మార్కెట్లను అభివృద్ధి దిశలో తీసుకెళ్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి శ్రమించిన వారిని కాంగ్రెస్ పార్టీ కడుపులో పెట్టి చూసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని,కష్టపడి పార్టీ కోసం శ్రమించిన వారికి తప్పక గుర్తింపును ఇస్తుందని వివరించారు.అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో అభివృద్ధిపై, సంక్షేమంపై నూతన ఆశలు చిగురించాయని అన్నారు. మార్కెట్ కమిటీ ఏర్పాటు చేసి తనకు అవకాశాన్ని కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు.గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి అందర్నీ సమన్వయం చేసుకొని పనిచేసి వ్యవసాయ మార్కెట్ ని అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు,స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సహకారం తీసుకొని పనిచేస్తానని అన్నారు.తమకు ఈ అవకాశం రావడానికి సహకరించిన పార్టీ పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య,వాకింటి శ్రీహరి,కాలే యాదయ్య, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి





**రాజేంద్రనగర్,జనవరి 17** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని అగ్రి హబ్ లో సాయంత్రం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యతో కలిసి ఆయన విశ్వవిద్యాలయం 2025 సంవత్సరపు క్యాలెండర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఉపకులపతి జానయ్య,అలాగే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి చర్చించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## టీవీఈయుహెచ్ 82 యూనియన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన హరగోపాల్






**రాజేంద్రనగర్,జనవరి16** టీవీఈయుహెచ్ 82 యూనియన్ క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్,యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షౌకత్ పాషా,రాష్ట్ర కార్యదర్శి సాయిలు హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కంపెనీ నాయకులు మాణిక్ రావు,కిరణ్ కుమార్,డివిజన్ నాయకులు రాములు,సీతారాం,రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివరాంపల్లి,శంషాబాద్ లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్/శంషాబాద్,జనవరి 17** శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు శివరాంపల్లి,నేషనల్ పోలీస్ అకాడమీ, వీకర్ సెక్షన్ కాలనీ,రెడ్డికాలనీ, ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు సులేమాన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాలైన సులేమాన్ నగర్,కాజా హొటల్,డైమండ్ సిటీ,చింతల్ మెట్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు వాదేయి సులేమాన్ నగర్,అక్బర్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**శంషాబాద్ లో..**

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని రాల్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో నిర్వహణ,చెట్ల కొమ్మలను తొలగించడానికి ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు సీఎస్కే కాలనీ,రాఘవేంద్రకాలనీ, బాలాజీ టౌన్షిప్,రాల్లగూడ,ప్రకాష్ నగర్,యాదవ కాలనీ,ఫోర్డ్ గ్రాండ్,ఊటుపల్లి,వెంకటేశ్వరకాలనీ, మధ్యాహ్నం నెక్స షోరూం,శ్రీనివాస కాలనీ,డిటిడిసి సర్వీస్ రోడ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-తబిత సంరక్షణ కేంద్రం పిల్లలతో భేటీ అయిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి,జనవరి17(సూర్యరేఖ)** జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండంలోని తబిత సంరక్షణ కేంద్రం పిల్లలు వచ్చి కలిశారు.తబిత ఆశ్రమంలో చదువుతున్న 10 మంది విద్యార్థులను గుర్తించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వారికి భూపాలపల్లి జిల్లా కాటారం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించారు.ఇటీవల సంక్రాంతి సెలవులకు ఆశ్రమానికి వచ్చిన పిల్లలు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ బాగా చదువుకుంటున్నామని,జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..మనకు జీవితంలో అనేక కష్టాలు,బాధలు వస్తాయని,వాటిని అధిగమించి ధైర్యంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ పిల్లలకు సూచించారు.ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వ్యాయామం చేయాలని,కొంత సమయం క్రీడలకు కేటాయించాలని,ఉల్లాస వాతావరణంలో చదువుకోవాలని, చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.గురుకులాల్లో సీట్ ఇప్పించిన జిల్లా కలెక్టర్,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ కు,జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్ కు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్,జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించాలి.

**జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి,జనవరి17 (సూర్యరేఖ)** సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ అన్నారు.శుక్రవారం సదాశివనగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డుల సర్వేలపై చర్చించారు.100 శాతం సర్వే చేయాలని ఆయన తెలిపారు.మండల కేంద్రంలోని సర్వే నెంబరు 955లోని 195 గురు రైతులకు సంబంధించిన భూమిని కలెక్టర్ పరిశీలించారు.ఇళ్ల మధ్యలో ఉన్న భూమి గతంలో,ప్రస్తుతం సాగుకు యోగ్యంగా లేని భూమికి గతంలో రైతు భరోసా మంజూరు చేశారని అధికారులు తెలిపారు.ప్రస్తుతం వ్యవసాయానికి యోగ్యంగా లేదని అధికారులు ధృవపరిచారు.ప్రజా పాలనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబం వివరాలను సర్వే చేసిన తీరును కలెక్టర్ పరిశీలించారు.సర్వే పక్కగా నిర్వహించాలని,అర్హత కలిగిన కుటుంబాలకు లబ్ధి కలిగేలా సర్వే చేపట్టాలని తెలిపారు.సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వైద్య చికిత్సలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఔషధాలు ర్యాక్ లో ఏర్పాటు చేయాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్,జడ్పీ సీఈవో చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, తహసిల్దార్ గంగాసాగర్,ఎంపీడీవో సంతోష్,మెడికల్ ఆఫీసర్ అస్మా వ్యవసాయ రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు



# సూపర్‌స్టార్ కోసం గ్లోబల్‌స్టార్



మహేశ్‌బాబు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న ‘ఎస్ఎస్ఎంబీ29’ కోసం ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం సెట్స్ మీదకి ఎప్పుడు వెళ్తుందా అని ఆసక్తిగా ఉన్నారు. ఇటీవల ఈ చిత్రాన్ని సైలెంట్‌గా పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచే రకరకాల ఉహాగానాలు వైరల్ అయ్యాయి. ఏదీ అధికారికంగా ప్రకటించనప్పటికీ ఈ సినిమాకు సంబంధించిన ఏ వార్త అయినా క్షణాల్లో వైరల్‌గా మారుతున్నాయి. ఇప్పుడు మరో వార్త నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. గ్లోబల్‌స్టార్, బాలీవుడ్ బ్యూటీ ప్రియాంకా చోప్రా ఈ సినిమాలో నటించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! తాజాగా ఆమె హైదరాబాద్ చేరుకున్నారు. దీంతో మహేశ్- రాజమౌళి ప్రాజెక్ట్ కోసమే హైదరాబాద్‌కు వచ్చారంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఆమె విమానాశ్రయంలో కనిపించిన వీడియోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌పై త్వరలోనే అధికారిక అప్‌డేట్ వచ్చే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. సినిమా టైమింగ్‌లు ఇటీవల ఈ చిత్రం హైదరాబాద్‌లో అల్యూమినియం ఫ్యాక్టరీలో పూజా కార్యక్రమాలతో మొదలైంది. కథా నేపథ్యం మినహా దీనికి సంబంధించి ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి సమాచారాన్ని బయట పెట్టలేదు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో విదేశీ నటులు కనిపించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## మూడు రోజుల్లోనే.. సంక్రాంతికి వస్తున్నాం బ్రేక్ ఈవెన్ పూర్తి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ హీరోగా.. ఐశ్వర్యారాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం సంక్రాంతికి వస్తున్నాం సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం సంక్రాంతి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. తాజాగా ఈ మూవీ వసూళ్లకు సంబంధించి క్రేజీ వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. గ్రాండ్‌గా ఓపెనింగ్ వసూళ్లతో మొదలైన ఈ చిత్రం రెండు, మూడో రోజు కూడా అదే మేనియాను కొనసాగించింది. సంక్రాంతికి వస్తున్నాం గుంటూరు, సీడెడ్ ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్ మార్క్ పూర్తి చేసుకుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ వీకెండ్‌కు ఇతర ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్‌ను బీట్ చేయనున్నట్టు ట్రేడ్ సర్కిల్ టాక్. ఈ చిత్రం కేవలం విడుదలైన మూడు రోజుల్లోనే గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్ల మార్క్‌ను అధిగమించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. రాబోయే రోజుల్లో మరెన్ని రికార్డులు క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో నరేశ్, పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వచ్చిన ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఎంగేంజింగ్‌గా సాగే ఇంటర్వ్యూలు, చార్ట్ బస్టర్ పాటలు, ఇంప్రెసివ్ ప్రోమోలు.. ఇలా ప్రతీ విషయం సినిమా చుట్టూ మంచి బజ్ క్రియేట్ చేయడంలో కీ రోల్ పోషించాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



## ఏం గురాయించి చూస్తున్నవ్.. వీరమల్లు మాట వినాలి..

**పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు ఫస్ట్ సింగిల్ వీడియో**

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ప్రోమో కూడా విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేశారు. ఏం గుల్పామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పవన్ కల్యాణ్ స్టైల్‌లో సాగుతున్న లిరిక్స్ ఆకట్టుకుంటూ.. అభిమానులను థ్రిల్ చేస్తున్నాయి. పెంచల్ దాస్ రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజిషన్‌లో పవన్ కల్యాణ్ పాడాడు. ఈ సాంగ్ సినిమాకే హైలెట్‌గా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు.
పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఏఎం రత్నం సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించారని ఇన్‌సైడ్ టాక్. ఇక ఈ చిత్రంలో ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.

## ఓటీటీలోకి వచ్చేసిన ‘పాతాల్ లోక్ సీజన్ 2’

కరోనా లాక్‌డౌన్ టైంలో వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న వెబ్ సిరీస్‌లలో పాతాల్ లోక్ ఒకటి. క్రైమ్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌ను స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి భార్య నటి అనుష్కా శర్మ నిర్మించగా.. జైదీప్ అహ్లావత్, అభిషేక్ బెనర్జీ, స్వస్తిక ముఖర్జీ, గుల్ పనాగ్ తదితరులు ఈ సిరీస్‌లో కీలక పాత్రలో నటించారు. హాథీ రామ్ చౌదరిగా పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాత్రలో జైదీప్ అహ్లావత్ మంచి మార్కులు సంపాదించాడు. అయితే ఈ వెబ్ సిరీస్‌కి సీక్వెల్ తీసుకువస్తున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. పాతల్ లోక్ సీజన్ 2 అంటూ రాబోతున్న ఈ సిరీస్‌లో కూడా లీడ్ రోల్స్‌లో జైదీప్ అహ్లావత్‌తో పాటు, ఇష్వాక్ సింగ్, తిలోతమా షోమ్, గుల్ పనాగ్ నటిస్తున్నారు. ఇప్పటికే సీజన్‌కి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఫుల్ రెస్పాన్స్ అందుకుంది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,